ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ మిస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

SATURDAY 18TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 122 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 18 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :122 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నగరంలో నేడు,రేపు బార్లు...బార్లా

హైదరబాద్,జూలై17 ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికుల కోసం తెలంగాణ ప్రభుత్వం బార్లు బార్లా తెరవాలని నిర్ణయించింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. జులై 18, 19 తేదీల్లో రాత్రి తెల్లవారుజామున 4:30 గంటల వరకు మద్యం విక్రయాలు జరుపుకోవచ్చు. అలాగే, జూలై 19న జరిగే గ్రాండ్ ÷నైల్ మ్యాచ్ వీక్షణ కోసం 19-20 మధ్య తెల్లవారుజామున 3:00 గంటల వరకు బార్లను తెరిచి ఉంచేందుకు అనుమతినిచ్చారు. ఈ ప్రత్యేక వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోని లైసెన్స్ పొందిన బార్లు, క్లబ్బులు, ÷ుఆ1, ÷ుఆ2 (టూరిజం బార్లు, మైక్రోబ్రూవరీలకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫుట్‌బాల్ ప్రేమికులపేఉ ఎంతగానో అలరిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ ముగింపు దశకు చేరుకుంది.



## న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ కృషి ప్రశంసనీయం

- రూ.100 కోట్లతో నిధి ఏర్పాటు చేయడం అభినందనీయం
- సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసలు

న్యూఢిల్లీ,జూలై17 న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసించారు. న్యాయవాదుల సంక్షేమ నిధిని రూ.100 కోట్లతో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌పై విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న న్యాయవాదుల సంక్షేమ పథకాల వివరాలను సీజేఐ ధర్మాసనానికి అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంక్షేమం

➢ మిగతా 2వ పేజిలో..

# ధరణి అక్రమాలపై విచారణకు సిట్ ఏర్పాటు

- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం
- ఇక పంచాయితీల నిధులను నేరుగా బ్యాంకులో జమ
- ట్రెజరీలో జమచేసే నిబంధన ఎత్తివేసిన కేబినేట్
- జగిత్యాల జిల్లా డిగ్రీకాలేజీలో పోస్టుల భర్తీకి ఆమోదం
- పటాన్‌చెరులో ఇందిరమ్మ ఇళ్లకు భూ కేటాయింపు
- బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పునకు ఆమోదం
- దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు-సీతారామల అంచనా వ్యయాల పెంపు



హైదరాబాద్,జూలై17 తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ప్రజా సంక్షేమం, పరిపాలన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడుగంటలపాటు సమావేశమైన మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా ధరణి, నీటిపారుదల ప్రాజెక్టులు, బుల్లెట్ ట్రైన్, డిగ్రీ కళాశాలల్లో పోస్టుల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ పంచాయతీల ఆదాయం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ధరణిపై దర్యాప్తునకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయడంతో పాటు ధరణి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.గ్రామ పంచాయతీల సొంత ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలనే నిర్ణయానికి

➢ మిగతా 2వ పేజిలో..



## ప్రయాణికుల్లో రెండో తరగతి సరికాదు

- కేవలం కోచ్ గుర్తింపునకే..
- రైల్వేప్రయాణికుల భద్రతపైనా సుప్రీం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జూలై17 రైల్వే ప్రయాణికుల ఆత్మగౌరవం, భద్రత, ప్రమాద పరిహారానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలకమైన వ్యాఖ్యలు చేసింది. ఇకపై ప్రయాణికులను 'రెండవ తరగతి ప్రయాణికులు' అని సంబోధించవద్దని రైల్వే శాఖను ఆక్షేపించింది. 'క్లాస్' అనే విభజన

➢ మిగతా 2వ పేజిలో..

## వలస డ్రైవర్లను మాజీ సైనికులతో భర్తీ చేస్తాం..

### ట్రంప్ కొత్త ప్రతిపాదన




హైదరాబాద్,జూలై17: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. దేశంలోకి అక్రమంగా వలస వచ్చి ట్రక్ డ్రైవర్లుగా మారిన వారిని తప్పించి ఆ బాధ్యతలను మాజీ సైనికులకు అప్పగించే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. దేశంలోకి వలస వచ్చిన అనేక మంది డ్రైవర్లు మద్యం, డ్రగ్స్ మత్తులో తూగుతూ అనేక మంది మరణాలకు కారణమవుతున్నారని ఆరోపించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే అమెరికాలోని వేల మంది వలసదార్లు చిక్కుల్లో పడే ప్రమాదం ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.'త్వరలో మా ప్రభుత్వం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకోబోతోంది. దేశంలో అక్రమంగా ఉంటూ అనేక మంది ట్రక్ డ్రైవర్లపై చర్యలు తీసుకోబోతున్నాం. వీళ్లల్లో చాలా మంది మద్యం, డ్రగ్స్ మత్తులో తూగుతుంటారు. రోడ్డుపై ఉన్న ట్రాఫిక్ బోర్డులను కూడా వీరు చదవలేరు. వీళ్లు మనకు అవసరం లేదు. కానీ మన రోడ్లపై వీళ్లు ట్రక్‌లతో దూసుకెళుతున్నారు. వీళ్ల స్థానాన్ని మాజీ అమెరికా సైనికులతో భర్తీ చేస్తాము. ఈ దిశగా మాజీ సైనికులకు శిక్షణ ఇస్తాము. ట్రక్ డ్రైవింగ్ నేర్పిస్తాము'

➢ మిగతా 2వ పేజిలో..

## ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

- నగదురహిత వైద్య సేవలకు శ్రీకారం
- ఇచ్చిన హామీ మేరకం పథకం ప్రారంభం




హైదరాబాద్,జూలై17 తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం

➢ మిగతా 2వ పేజిలో..



## భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి

- హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం
- తొలి రైలును జెండా ఊపి ప్రారంభించిన మోడీ
- అనేక ప్రత్యేకతలతో పర్యావరణహితంగా తయారీ

న్యూఢిల్లీ,జులై17 భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. భారత రైల్వే చరిత్రలో నూతన శకం ఆరంభమైందనే చెప్పాలి. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలను ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు శుక్రవారం పట్టాలెక్కింది. హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. హరియాణాలోని జింద్-సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు. హైడ్రోజన్ ద్వారా విద్యుదుత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ ట్రైన్స్‌కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌లో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలనూ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో ఇప్పుడు భారత్ కూడా చేరింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. రానున్న కాలంలో మరిన్ని మార్గాల్లో ఈ సేవల్ని విస్తరించే అవకాశాలున్నాయి. ఇది రైల్వే రంగంలో కాలుష్య నియంత్రణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, స్వచ్ఛ ఇంధన వినియోగానికి కొత్త దిశను చూపనుంది. జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి దేశాలు హైడ్రోజన్ ఆధారిత రైలు సాంకేతికతను ఇప్పటికే అభివృద్ధి చేస్తున్నాయి. కాగా.. ప్రపంచంలోనే తొలి హైడ్రోజన్ ప్యాసింజర్ రైలును జర్మనీ ప్రవేశపెట్టింది. 2002లో అల్‌స్టోమ్ కొరాడియా ఐలింట్ రైలు ఎలాంటి ఇంధనం లేకుండా 1,175 కి.మీ. ప్రయాణించి రికార్డు సృష్టించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో 2024లో తొలి హైడ్రోజన్ రైలు సేవలు ప్రారంభమయ్యాయి. అయితే.. 2027 నాటికి జపాన్.. తొలి హైడ్రోజన్ హైబ్రిడ్ రైలును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. దేశంలో ప్రారంభం అయిన ఈ హైడ్రోజన్ రైలు తొలుత ఉత్తర రైల్వే పరిధిలోని జింద్-సోనిపత్ సెక్షన్‌లో నడుస్తుంది. 89 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. మధ్యలో 12 స్టేషన్లలో ఆగుతుంది. 10 కోచ్‌లతో ఈ రైలును అందుబాటులోకి తెచ్చారు. ఇందులో 2600 మంది

➢ మిగతా 2వ పేజిలో..

## యువ సంగ్రామ సదస్సుపై రేవంత్ కుట్ర

- అనుమతిని అడ్డుకున్నా..హైకోర్టు ఆర్డర్ ఇచ్చింది
- నిరుద్యోగుల గళం వినిపిస్తామన్న కెటిఆర్




హైదరబాద్,జూలై17 బీఆర్ఎస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు తెలంగాణ హైకోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ' జూలై 18న సరూర్‌నగర్ స్టేడియంలో జరగబోయే యువ సంగ్రామ సదస్సును అడ్డుకొని, నిరుద్యోగ యువత గొంతు నొక్కుదామని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి కుట్ర విఫలమయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తే... గౌరవ హైకోర్టు ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతూ, సదస్సుకు అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ ఎన్ని అవరోధాలు సృష్టించినా... యువత తరఫున బీఆర్ఎస్ పార్టీ గళం విప్పుతూనే ఉంటుంది. యువతీ యువకులారా.. తరలిరండి.. సరూర్‌నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ మోసాలను ఎండగడదాం. రేవంత్ సర్కార్ మెడలు వంచుదాం. హామీల అమలుకు జంగ్ సైరన్ పూరిద్దాం. ఛలో సరూర్‌నగర్ స్టేడియం. నేటి ఉదయం 10 గంటలకు' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నిక వేళ

➢ మిగతా 2వ పేజిలో..

# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి

ప్రయాణించొచ్చు. త్వరలోనే కల్కా-శిమ్లా వంటి సాంస్కృతిక వారసత్వ రైల్వే లైన్‌లోనూ హైడ్రోజన్ పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో అందుబాటులో ఉన్న విద్యుత్ రైళ్లు.. పైన ఉండే కరెంటు తీగల నుంచి విద్యుత్‌ను తీసుకుంటాయి. ఇక, సంప్రదాయ డీజిల్ రైలు ఇంజిన్లు ఇంధనాన్ని మండించి యాంత్రిక శక్తిని ఉత్పత్తి చేస్తాయి. హైడ్రోజన్ రైలు సొంతంగా కరెంట్‌ను ఉత్పత్తి చేసుకుంటుంది. దీని కోసం రైల్లో 'ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబ్రేన్ ఫ్యూయెల్ సెల్' అనే చిన్నపాటి పవర్‌ప్లాంట్ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా హైడ్రోజన్ రైళ్లు ఇంకా ఆరంభ దశలోనే ఉన్నాయి. తొలిసారిగా జర్మనీ దీన్ని ప్రవేశపెట్టింది. ఫ్రాన్స్, ఇటలీ, చైనా, జపాన్ వంటి దేశాలు ప్రయోగాత్మకంగా నడపడమో లేక పరిమితంగా వినియోగంలోకి తీసుకురావడమో చేస్తున్నాయి. 1,200 కిలోవాట్ల సామర్థ్యం ఉండే ఫ్యూయెల్ సెల్‌లో హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య జరుగుతుంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తవుతుంది. హైడ్రోజన్‌ను ట్యాంకుల రూపంలో రైలు మోసుకెళుతుంది. ఆక్సిజన్‌ను పరిసరాల్లోని గాలి నుంచి సేకరిస్తుంది. ఇలా ఉత్పత్తయిన విద్యుత్.. రైలులోని ట్రాక్షన్ మోటార్లకు శక్తిని అందిస్తుంది. అవి చక్రాలను నడుపుతాయి. దీని ప్రొపల్షన్ వ్యవస్థ సామర్థ్యం 3,200 హెచ్‌పీ. దీంతో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉన్న శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా ఇది నిలిచింది. ఇది గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇది శుద్ధ ఇంధన పరిజ్ఞానం. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి, వేడి మాత్రమే ఉప ఉత్పత్తులుగా వెలువడతాయి. ఇందులో దహనచర్య జరగదు. అందువల్ల హానికారక పొగ, కర్బనఉద్గారాలు వెలువడవు. ధ్వని కూడా తక్కువే. రైల్లోని నాన్‌స్టాప్ వెంటిలేషన్ వ్యవస్థ.. గాలి ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా చూస్తుంది. అందువల్ల ఏదైనా లీకేజీ తలెత్తినా అది గాల్లోకి వెళ్లి, పలుచబడిపోతుంది. ప్రమాదాన్ని గుర్తిస్తే.. ఆటోమేటిక్ షట్‌ఆఫ్ వ్యవస్థ తనంతట తాను హైడ్రోజన్ సరఫరాను నిలిపివేస్తుంది. ఈ రైల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థలు ఉన్నాయి. అవి హైడ్రోజన్ లీకేజీలు, వేడి, మంటలు, పొగ వంటి ముప్పులపై ఎప్పటికప్పుడు కన్నేసి ఉంచుతాయి. ఏదైనా సమస్య ఉత్పన్నమైతే సెకన్లలోనే అప్రమత్తం చేస్తాయి. భద్రతకు ప్రాధాన్యమిస్తూ లోకోపైలట్ క్యాబిన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. లోకో పైలట్ ఎదుట ఉండే ఒక స్క్రీన్.. అన్ని అంశాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది.

# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి ÷-లకెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో ఇఊఅ÷ు ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది. దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇకపై ప్రతి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా నాణ్యమైన, పారదర్శక, సుస్థిర వైద్య సేవలను ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసినట్లైంది.

# న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ కృషి ప్రశంసనీయం

కోసం తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది. కెనరా బ్యాంకులో రూ.100 కోట్ల శాశ్వత కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేశామని, దీనిపై వచ్చే వడ్డీ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపింది. అలాగే 2022 నుంచి 2026 వరకు న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్‌కు అదనంగా రూ.7 కోట్ల నిధులను కేటాయించినట్లు వెల్లడించింది. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది న్యాయవాదుల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించింది. ప్రతి న్యాయవాది కుటుంబానికి రూ.2లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం అందిస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది. అలాగే ప్రమాదవశాత్తు న్యాయవాది మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.10 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోందని, దేశంలో న్యాయవాదుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని అఫిడవిట్‌లో పేర్కొంది. కాగా, మహిళా న్యాయవాదులకు కోర్టుల్లో కనీస సదుపాయాలు కల్పించే అంశంపై సమీక్ష నిర్వహించి నివేదిక సమర్పించాలని అడ్వకేట్ జనరల్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన మౌలిక వసతులపై వివరాలు సేకరించాలని సూచించారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నంబర్ 770/2026 విచారణ సందర్భంగా తెలంగాణ న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి ఈ అఫిడవిట్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల వైద్య అత్యవసరాలు, కుటుంబ భద్రత, ఆర్థిక సహాయానికి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ నిరంతరం పనిచేస్తోందని అఫిడవిట్‌లో ప్రభుత్వం తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయనీ వెల్లడించింది.

## నగరంలో నేడు,రేపు బార్లు...బార్లా

హైదరబాద్,జూలై17 ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికుల కోసం తెలంగాణ ప్రభుత్వం బార్లు బార్లా తెరవాలని నిర్ణయించింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. జులై 18, 19 తేదీల్లో రాత్రి తెల్లవారుజామున 4:30 గంటల వరకు మద్యం విక్రయాలు జరుపుకోవచ్చు. అలాగే, జూలై 19న జరిగే గ్రాండ్ ÷నైల్ మ్యాచ్ వీక్షణ కోసం 19-20 మధ్య తెల్లవారుజామున 3:00 గంటల వరకు బార్లను తెరిచి ఉంచేందుకు అనుమతినిచ్చారు. ఈ ప్రత్యేక వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోని లైసెన్స్ పొందిన బార్లు, క్లబ్బులు, ÷ుఆ1, ÷ుఆ2 (టూరిజం బార్లు, మైక్రోబ్రూవరీలకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫుట్‌బాల్ ప్రేమికులపేఉ ఎంతగానో అలరిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ ముగింపు దశకు చేరుకుంది. ఈనెల 19న స్పెయిన్, అర్జెంటీనా టైటిల్ కోసం తలపడనున్నాయి. అలానే జులై 18న మూడో స్థానం కోసం ఫ్రాన్స్, ఇంగ్లండ్ పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడా అభిమానులకు, నగరవాసులకు తీపి కబురు అందించింది. జూలై 18, 19 తేదీల్లో జరిగే అత్యంత కీలకమైన మ్యాచ్‌ల వీక్షణ కోసం హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో బార్ల పనివేళలను పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

## 60శాతం సర్ డిజిటైజేషన్ పూర్తి

కార్డులు ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. సర్ గడువు పొడిగింపు తేదీని దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం అయిందని తెలిపారు. పీఎల్వో, బీఎల్వోల సహకారంతో సర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్యూమరేషన్ పత్రాలు అందకపోతే.. సూపర్ వైజర్‌లను అడిగి తీసుకోవాలన్నారు.

# ప్రయాణికుల్లో రెండో తరగతి సరికాదు

కేవలం రైలు కోచ్‌లకు మాత్రమే పరిమితం కావాలని, మనుషులకు కాదని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రయాణికులను అలా పిలవడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమని, ఇది గత చరిత్రలోని వర్గ విభజనలను గుర్తు చేస్తోందని ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది.ఒక రైలు ప్రమాద బాధితురాలికి రూ. 8 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించిన కోర్టు.. ప్రమాద సమయంలో టికెట్ పోయినంత మాత్రాన పరిహారాన్ని నిరాకరించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. బాధిత కుటుంబాలు అఫిడవిట్ ఇస్తే సరిపోతుందని, సదరు ప్రయాణికుడికి టికెట్ లేదని నిరూపించాల్సిన బాధ్యత పూర్తిగా రైల్వే శాఖదేనని స్పష్టం చేసింది. రైల్వే ప్రమాద పరిహార చట్టాలను మానవతా దృక్పథంతో, ఉదారంగా అమలు చేయాలని ధర్మాసనం హితవు పలికింది. భద్రతా నిబంధనలు కాగితాల్లో బాగున్నా.. క్షేత్రస్థాయిలో అమలు లోపించిందని అసంతృప్తి వ్యక్తం చేసింది. రైల్వేల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయడం ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, రైల్వే భద్రతను కూడా మెరుగుపరచవచ్చని కోర్టు సూచించింది. అదే సమయంలో ప్రయాణికులు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని, ప్రాణాలకు తెగించి ఫుట్‌బోర్డ్ ప్రయాణాలు చేయవద్దని ధర్మాసనం హెచ్చరించింది.

# యువ సంగ్రామ సదస్సుపై రేవంత్ కుట్ర

ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ముఖ్యంగా యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయలేదని విమర్శించింది. అందుకోసం జులై 18వ తేదీన సరూర్ నగర్ స్టేడియం వేదికగా యువ సంగ్రామ సదస్సు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ సదస్సుకు హాజరుకావాలని యువతకు పిలుపునిచ్చింది. ఈ సదస్సు కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాట్లు చేసింది. అయితే దీనికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం కోర్టు విచారణ జరిపింది. వాంతి భద్రతల సమస్య తలెత్తుతుందంటూ నిఘా వర్గాల నుంచి నివేదిక అందిందని ప్రభుత్వం తరఫున న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సదస్సు నిర్వహించే ప్రాంతంలో పార్కింగ్ ఏర్పాట్లు లేవని తెలిపారు. దాంతో 17 రోజుల క్రితం ఈ సదస్సు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటే.. ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ విషయాలను ఆ పార్టీ దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదంటూ ప్రశ్నించింది. దీంతో ఈ సదస్సు నిర్వహణకు షరతులతో కూడిన అనుమతిని హైకోర్టు మంజూరు చేసింది.

# వలస డ్రైవర్లను మాజీ సైనికులతో భర్తీ చేస్తాం..

అని ట్రంప్ పేర్కొన్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అమెరికా మిలిటరీ కోసం ట్రక్స్ నడిపిన డ్రైవర్లు అందరూ ఆటోమేటిక్‌గా కమర్షియల్ డ్రైవర్ లైసెన్స్‌కు అర్హత పొందుతారని కూడా ట్రంప్ చెప్పారు.అమెరికాలో ఇటీవల ట్రక్ డ్రైవింగ్ ఉద్యోగాలపై వలసదారుల్లో ఆసక్తి పెరిగినట్టు తెలుస్తోంది. ఈ రంగంలో అమెరికన్లు తక్కువగా ఉండటంతో పాటు యూఎస్‌కు రాగానే మంచి ఆదాయం కళ్ల చూసే అవకాశం ఉండటంతో అనేక మంది ట్రక్ డ్రైవర్లుగా మారుతున్నట్టు తెలుస్తోంది. అయితే, అక్రమవలసదారులపై ట్రంప్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుండటంతో మార్చిలో వేల సంఖ్యలో విదేశీ ట్రక్ డ్రైవర్లు తమ కమర్షియల్ లైసెన్సులు కోల్పోయారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన వైసిపి

### మోడీ ఆశిస్సులు, నిర్మలా సీతారామన్ సహకారంతో గట్టెక్కాం

### బ్యాంకుల క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్

పల్నాడు,జులై17: రాజకీయాల కోసం ఈ ప్రాంతంలో వైషమ్యాలు పెంచిన వాళ్లను గతంలో చూశామని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఒకే రోజున రూ.3 వేల కోట్లను కూటమి ప్రభుత్వం అందించిందని తెలిపారు. శుక్రవారం నరసరావుపేటలో వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబుతో పాటు, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను వైసీపీ అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. కూటమి వచ్చిన రోజున ఏ పని చేయాలన్నా ఖజానాలో డబ్బు లేని పరిస్థితి ఉండేదని అన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆలోచనలతో ఏపీ ఇప్పుడు అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందన్నారు. ఒక మహిళ ఇంటిని ఎలా తీర్చిదిద్దుతుందో అంతకంటే మెరుగ్గా నిర్మలా సీతారామన్ పని చేస్తున్నారని కొనియాడారు. '2024లో మీరు వేసిన ఒక్క ఓటు వల్లే అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు, తల్లికి వందనం, ఉచిత బస్సు, గూగుల్ వంటి కంపెనీలు రాక సాధ్యమైంది' అని చెప్పుకొచ్చారు. ఏపీకి ఏ కష్టం వచ్చినా నిర్మలా సీతారామన్ గుమ్మం తలుపు తట్టి సాయం అడుగుతున్నామన్నారు. రాష్ట్రం కోసం ఏం అడిగినా కాదనకుండా పని చేస్తున్నారని తెలిపారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు నిర్మలమ్మ చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయే ప్రభుత్వం రేయింబవల్లు రాష్ట్రం కోసం పని చేస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి కేంద్ర పథకాలు చేరాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మహిళలు, యువత, వ్యాపారాలకు భారీగా రుణాలు ఇస్తున్నామన్నారు. మొదటిసారిగా ట్రాన్స్‌జెండర్లకు బ్యాంకు రుణాలు అందించామని తెలిపారు. అటవి సాగుహక్కు పట్టాలు పొందిన గిరిజనులకు కూడా రుణాలు అందిస్తున్నామని చెప్పారు. బ్యాంకుల్లో ఉన్న డ్వాక్రా సంఘాల డిపాజిట్లకు వడ్డీ చెల్లించాలని.. డ్వాక్రా సంఘాల వారితో 25 మండలాల్లో 25 మెగావాట్ల సౌరవిద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సహకరించాలని కేంద్ర మంత్రిని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు.

# ధరణి అక్రమాలపై విచారణకు సిట్ ఏర్పాటు

క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు వీలుగా పలు కొత్త పోస్టుల భర్తీకి క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే, పఠాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు అవసరమైన భూమిని కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సాంకేతిక కారణాలు, ప్రయాణికులకు మరింత లబ్ది చేకూర్చేలా బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు ప్రతిపాదనకు కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ క్యాబినెట్ సమావేశంలో గ్రామీణ పల్లెల స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా చట్టంలోని సెక్షన్ 70(3)ను సవరించనున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు పన్నులు, ఇతర వనరుల ద్వారా వచ్చే నిధులు, సొంత ఆదాయంప్రభుత్వ ట్రెజరీలో జమ అయ్యేవి. దీనివల్ల అత్యవసర గ్రామ వికాస పనులకు నిధులు డ్రా చేయడం సర్పంచులు లేదా స్థానిక అధికారులకు ఆలస్యమయ్యేది. ఈ ఇబ్బందులను తొలగిస్తూ, ఇకపై గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీతో సంబంధం లేకుండా నేరుగా సదరు గ్రామ పంచాయతీ బ్యాంక్ ఖాతాలోనే జమ చేసుకునేలా చట్ట సవరణకు ఆమోదం లభించింది. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగడానికి వీలవుతుంది. ఈ చట్ట సవరణను తక్షణమే అమలుల్లోకి తీసుకువచ్చేందుకు వీలుగా ప్రభుత్వం త్వరలోనే ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేయనుంది. ఈ సమావేశంలో దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. మరోవైపు, మంత్రిమండలి నిర్ణయంతో సిట్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సిట్ ద్వారా భూ రికార్డుల మార్పులు, అక్రమ మ్యుటేషన్లపై విచారణ చేపట్టాలని భావిస్తోంది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలపైనా ప్రత్యేక దృష్టి సారించనుంది. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అవసరమైతే మాజీ అధికారులు, బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని భావిస్తోంది. సాంకేతిక అంశాలపై నిపుణుల సహకారంతో దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించింది. ధరణి ద్వారా జరిగిన భూ వివాదాలన్నింటిపైనా వివరాల సేకరణకు కసరత్తు చేస్తోంది. అక్రమంగా లబ్ది పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు, సంబంధిత పత్రాల పరిశీలనను ప్రారంభించాలని తీర్మానించింది. సిట్ ద్వారా ధరణి అక్రమాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రయత్నాలను ప్రభుత్వం ముమ్మరం చేసింది.

## సైదాబాద్ స్కూల్ ఇస్లాం బోధన వ్యవహారం

### తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు

హైదరాబాద్,జులై17 నగరంలోని సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ స్కూల్లో వివాదాస్పద ఇస్లాం బోధనపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై తీవ్ర దుమారం చెలరేగడంతో తల్లిదండ్రుల ఫిర్యయాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సైదాబాద్ ఓ ప్రైవేట్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థితో బలవంతంగా ఇస్లామిక్ ప్రార్థనలు చేయించడం తీవ్ర సంచలనం రేపింది. క్లాస్ రూమ్‌లో సదరు బాలుడితో కల్మాలో భాగమైన సూరా అల్-ఫాతిహా పఠనం చేయాలని ఆదేశించడం తీవ్ర వివాదానికి దారితీసింది. రోజూ దానిని చదవాలంటూ స్కూల్ డైరీలో 'సూరా అల్ ఫాతిహా' అని రాసి ఒత్తిడి తెచ్చారని బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ మత విశ్వాసాలకు విరుద్ధంగా స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రవర్తించడం వల్లే తమ కుమారుడు భయాందోళనకు గురై రోజూ ఏడుస్తూ ఇంటికి వస్తున్నాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వేధింపుల వల్ల తమ మత స్వేచ్ఛతో పాటు తల్లిదండ్రుల హక్కులకు భంగం కలిగిందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సైదాబాద్ పోలీసులు ప్రాథమిక సమాచార నివేదిక నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం, క్లాస్ టీచర్‌లను నిందితులుగా చేరుస్తూ.. కేసు నమోదు చేసినట్లు పోలీసులు స్పష్టం చేశారు. బాలుడిపై మానసిక ఒత్తిడి తెచ్చిన ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని సైదాబాద్ పోలీసులు వెల్లడించారు.

## ఈ యేడు పొగాకు సాగుపై పరిమితులు

### త్వరగా కొనుగోళ్లు పూర్తి చేసేలా బోర్డుపై ఒత్తిడి

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు

అమరావతి,జులై17 2026-27లో పొగాకు ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేస్తూ రైతులకు అవగాహన కల్పిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. గత నాలుగు రోజులుగా కొనుగోళ్లు ఊపందుకున్నాయని... రోజుకు 8.5 లక్షల కిలోల పొగాకు కొనుగోలు జరుగుతోంద న్నారు. ప్రస్తుతం గరిష్ఠ ధర రూ.250గా ఉందని.. ధర మరింత పెరిగేలా కంపెనీలపై ఒత్తిడి తీసుకురావాలని టొబాకో బోర్డుకు మంత్రి సూచించారు. ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పొగాకు కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలపై సమావేశంలో చర్చించారు. కొనుగోళ్లు వేగవంతం కావడంతో రైతులకు మరింత మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందన్నారు. తక్కువ నాణ్యత గల పొగాకుకూ గిట్టుబాటు ధర లభించేలా కంపెనీలతో చర్చించాలని టొబాకో బోర్డు చైర్మన్, ఈడీకి మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు.

## గ్రేడ్-2 బీసీ హాస్టల్ వార్డెన్లకు శుభవార్త

### పదోన్నతుల సర్వీస్ రూల్స్ సడలిస్తూ ఉత్తర్వులు

అమరావతి,జులై17 గ్రేడ్-2 బీసీ హాస్టల్ వార్డెన్లకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పదోన్నతుల కల్పనకు సర్వీస్ రూల్స్‌ను సడలిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 300 మందికి పైగా గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లు పదోన్నతులు పొందే అవకాశం ఉంది. గత కొంతకాలంగా సర్వీస్ రూల్స్ సడలించాలని గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లు ప్రభుత్వాన్ని కోరుతున్న విషయం తెలిసిందే. 2008 నుంచి ఈ అంశంపై వా÷-డగ్గ÷న్లు సర్కార్‌కు విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గ్రేడ్ 2 హాస్టల్ వా÷-డగ్గ÷న్లకు ఉపశమనం లభించిన్లైంది. ఈ సందర్భంగా తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి సవితకు గ్రేడ్-2 హాస్టల్ వా÷-డగ్గ÷న్లు ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వా÷-డగ్గ÷న్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నామపూర్ లో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామం లో అర్హులైన 12మంది లబ్ధిదారులకు రు,2,84,000 వేల విలువ గల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను గ్రామ సర్పంచ్ మాదాసు అనిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి లు స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలసి లబ్ధిదారులకు అందచేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంఅని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తోంది అని తెలిపారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గుతోందిఅని . ఇది ప్రజల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భానురెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి ఏ ఎం సి వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి గ గ్రామ ఉప సర్పంచ్ తాడెపు కొమరయ్య , గూడ రాం రెడ్డి,, గుండవేని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భరోసా

- సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులు ఐనా ఆరే మల్లేష్‌కు రూ.55,000, పాతూరు బుచ్చిరెడ్డికి రూ.19,000, వడ్ల చంద్రకళకు రూ.17,000, కస్తూరి గా ల్‌రెడ్డికి రూ.21,500 వేల రూపాయల విలువగల చెక్కులను స్థానిక కాంగ్రెస్ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని తెలిపారు.లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి , ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యెల్ల బాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బందనకల్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రంజిత్, పొన్నం రాజా, ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, కార్తీక్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

- పశు వైద్య అధికారిని నిఖిల



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ )

జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని ముస్తాబాద్ మండల పశువైద్యాధికారిణి అఖిల అన్నారు శుక్రవారం ముస్తాబాద్ మండలం బంధన్ కల్ గ్రామం లో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ తో కలసి మేకలకు గొర్రెల కు సిబ్బందితో కలిసి జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో చిరుజల్లులు, చిత్తడి నేలలు పాడి పశువుల్లో పలు రోగాలకు కారణమవుతాయి. కలుషిత నీరు, ముసిరే వర్షం, ఈగలు, దోమల వల్ల పశువులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని మండలం తెలిపారుగొర్రెలు, మేకలకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల (నట్టల నివారణ, పి.పి.ఆర్, నీలి నాలుక, తదితర) నివారణకు జీవాలకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తో పాటు పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ అవగాహనా కార్యక్రమం లో పాల్గొన్న కొండూరు





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ )

ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ మండలం వెంకట్రావు పల్లెలి గ్రామంలో ఓటర్ అవగాహన కార్యక్రమం లివెంకట్రావు పల్లె, మొఱ్ఱపూర్, బందన్ కల్, ముస్తాబాద్ గ్రామల లో ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమంలో భాగంగా ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీ ఎల్ ఓ లతో కలిసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఓటర్లు తమ పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలను ఓటరు జాబితాలో పరిశీలించుకొని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు చేసుకోవాలని నాఫ్స్కోబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు సూచించారు. ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని, ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు పట్టణ అధ్యక్షులు ఏద్దండి నరసింహ రెడ్డి,,ఆయా గ్రామాల గ్రామ సర్పంచ్ లు , గ్రామ శాఖ అధ్యక్షులు , పార్టీ పార్టీ నాయకులు, బీ ఎల్ ఓ లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో బండి సంజయ్ పర్యటన





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ )

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో పర్యటించి, పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. అవునూర్, గూడెం, కొండాపూర్, మొరాయిపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆవునూర్ గ్రామంలో మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ స్వగృహంలో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొని - తదనంతరం ఆవునూర్ లో గంగాడి లక్ష్మారెడ్డి తల్లి మరణించగా వారి కుటుంబాన్నీ పరామర్శించారు కొండాపూర్ గ్రామంలో సుతారి దేవయ్య తండ్రి మరణించగా వారి కుటుంబాన్ని,గూడెం గ్రామంలో ఉప సర్పంచ్ దగ్గు నవీన్ వల్ల తండ్రి మరణించగా వారి కుటుంబాన్ని గూడెం సీనియర్ కార్యకర్త చంద్రగిరి శంకర్ భార్య మరణించగా వారి కుటుంబాన్ని గూడెం గ్రామం లో తాటి చెట్టు పై నుండి పడి చనిపోయిన ఈడుగురాల అంజయ్య కుటుంబాన్నిమొర్రాయిపల్లె గ్రామంలో గూడ బాల్ రెడ్డి ని పరామర్శించారు వీరి వెంటc బీజేపీ మండల అధ్యక్షులు, సౌళ్ళ క్రాంతి కుమార్ తో పాటు జిల్లా మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

విద్యార్థులతో ముచ్చటించిన బండి సంజయ్



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి, వారితో ముచ్చటించారు.విద్యార్థుల చదువులు, లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుంటూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగడంతో చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు. బండి సంజయ్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు.

## పోతుగల్ లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేత





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇండ్లు" పథకంలో భాగంగా, అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు గృహ నిర్మాణ అనుమతి ప్రొసీడింగ్ కాపీల పంపిణీ ని . గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు .?ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులకుఇండ్ల నిర్మాణానికి విడతలవారీగా రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయనుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా గృహ నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని కోరారు.భూమి పూజ నిర్వహణ: ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ అనంతరం లబ్ధిదారుల గృహ నిర్మాణ స్థలాల్లో శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినందుకు గాను లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి , గృహనిర్మాణ శాఖ మంత్రిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దేవరాజ్, పోతుగల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తలారి నర్సయ్య , ఇందిరమ్మ కమిటీ సభ్యులు మెరుగు కిరణ్, చంద్రమౌళి, ఆంజనేయులు, జంగరాజు, మాధవరావు, విద్యాధర్, బాలకృష్ణలతో పాటు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మందమర్రి మార్కెట్ బస్టాండుకు ఆర్టీసీ బస్సులు రావాలి




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 17/అక్షరం న్యూస్–:

మందమర్రి మార్కెట్ ప్రాంతంలో గల ఆర్టీసీ బస్టాండ్ కు అన్ని బస్సులు రావాలని టి.ఎన్.ఎస్.ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ఎండి వాజీద్ కోరారు. శుక్రవారం సోషల్ మీడియా ద్వారా అయినా మాట్లాడుతూ మందమర్రి నుండి దూర ప్రాంతానికి వెళ్లాల్సిన విద్యార్థులు సకాలంలో బస్సులు రాకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ లోపటికి ఏ బస్సు రాకపోవడం వలన విద్యార్థులు కాలినడకతోని బస్టాండ్ కు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల సమయం చాలా ఆలస్యం అవుతున్నదనీ విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మార్కెట్కు బస్సులు నడిపించాలని వారు కోరారు లేదంటే టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిపోను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెమ్మ సతీష్,శివ, నారి వెంకటేష్ లు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు చేపట్టాలి

- **మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు.**



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/జూలై 17/అక్షరం న్యూస్–:

మందమర్రి మునిసిపాలిటీ పరిధిలోని 300 చదరపు గజాలు (లేదా అంతకంటే ఎక్కువ) స్థల విస్తీర్ణం కలిగిన గృహ యజమానులు, వాణిజ్య సముదాయాల యజమానులుకేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "జల్ సంచయ్ -- జల్ భాగీధారి కార్యక్రమంలో భాగంగా, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకొని భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించుటకు ప్రతి అర్హత గల భవన ఆవరణలో వర్షపు నీటి సంరక్షణ ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించాలని మందమర్రి మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 300 చదరపు గజాలు లేదా అంతకంటే ఎక్కువ స్థల విస్తీర్ణం కలిగిన గృహాలు, అపార్ట్మెంట్లు, వాణిజ్య సముదాయాలు, సంస్థల యజమానులు తమ ఆవరణలో తగిన ప్రమాణాలతో ఇంకుడు గుంతలను నిర్మించి వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకే విధంగా చర్యలు చేపట్టవలసిందిగా కోరారు.మునిసిపల్ అధికారులు నిర్వహించే తనిఖీల సమయంలో ఇంకుడు గుంతలు నిర్మించని భవన యజమానులకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయన్నారు. పట్టణ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై, భూగర్భ జలాల పరిరక్షణకు సహకరించి, పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించవలసిందిగా కోరారు.

## మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పనులు వేగవంతం

- **పూర్తికానున్న నూతన వివో భవనములు**



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ జులై 17

(అక్షరం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గుండం , తిమ్మాపూర్, ఆదిలక్ష్మి పురం గ్రామాలకు చెందిన నూతన వివో భవనములు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ క్లస్టర్ ఇన్చార్జి వారి ఆధ్వర్యంలో పనులు వేగవంతం పూర్తికానున్న నూతన వివో మూడు గ్రామాల నూతన భవనములు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గట్టి కొమ్మక్క రామస్వామి వార్డు సభ్యులు పి సాంబయ్య ఎల్ రాజు వి సోమయ్య వెంకన్న మధావులు గట్టి బాబు టి శ్రీను బి నరేష్ లు పాల్గొన్నారు.



# అభాగ్యులకు అండగా..





నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణి

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /జులై -17(అక్షరం న్యూస్ )

నేను, నా వాళ్లు బాగుండాలనే వారిని చూస్తుంటాం. కానీ అందరూ బాగుండాలనే వారిని వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. ఈ కోవలోకే వస్తారు చిట్టీనేని వెంకటేశ్వర్ రావు దంపతులు

నిరుపేదలకు చేయూతనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో నీ 25 మంది నిరుపేదలకు వికలాంగులు వృద్ధుల గురించి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు తెలపగా గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావులు గురువులైన గంటెల వెంకటరమణ జన్మదిన సందర్భంగా చిప్పలపల్లి గ్రామంలోని ఇరవై ఐదు మంది నిరుపేదలకు రాబోయే తొలి ఏకాదశి పండుగ సందర్భంగా 13 రకాల సామాన్లు నిత్యవసర సరుకులు అందచేయడం తో వారికీ అందచేశారు ఇంతకుముందు కూడా చిప్పలపల్లి గ్రామంలోని నిరుపేదలకు పుస్తే మట్టెలు ఆర్థిక సహాయం చీరలు దుప్పట్లు బియ్యం ఇవ్వడం జరిగిందని చిప్పలపల్లి గ్రామం తరపున చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావులకు గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కొమ్మటి శ్రీనివాస్, బొమ్మ సతీష్, బొమ్మ నాగరాజు, కొమ్మటి అంజలి, పొన్నాల లింగం పోసిగొండ నర్సింలు, మద్దికుంట నరేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు

# సూర్యాపేటలో 10 వేల మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ





- **పటేల్ రమేష్ రెడ్డి ప్రకటన**

సూర్యాపేట, టౌన్ జులై 17: (అక్షరం న్యూస్)

సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో మదర్ ఇండియా సేవా సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తన సొంత నిధులతో రూ.90 వేల చెక్కును మదర్ ఇండియా సేవా సంస్థ నిర్వాహకురాలు బొజ్జ సంధ్యారెడ్డికి అందజేశారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో 108 మంది మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా స్ప్రెడ్ ఇండియా సంస్థ ద్వారా సూర్యాపేట నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, బెంచీలు, కంప్యూటర్ ప్రయోగశాలలు, విజ్ఞానశాస్త్ర ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సహకరిస్తున్నామని చెప్పారు.సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి 10 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నామ అరుణ, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, పాలగాని కృష్ణ, కోడి శిరీష, బాలెంల సర్పంచ్ మమత నగేష్, కాంగ్రెస్ నాయకులు వల్దాసు దేవేందర్, ధర్మా నాయక్, తండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం కలెక్టరేట్ ముట్టడి.. 20న ధర్నాకు సన్నద్ధం...

- **కార్మికుల గళం వినిపిద్దాం.. 20న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి**




నేరేడుచర్ల, జూలై 17: (అక్షరం న్యూస్)

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే రాష్ట్రవ్యాప్త ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఆరోగ్య పరీక్షల పేరుతో కోట్లాది రూపాయలు దుర్వినియోగం జరుగుతోందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని, బీమా సంస్థలకు సంబంధించిన జీవో నంబర్--12ను ఉపసంహరించి, సంక్షేమ మండలి ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ సంస్థ నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను వెంటనే నిలిపివేసి, కార్మికులందరికీ ఆరోగ్య కార్డులు అందించాలని కోరారు.సంక్షేమ మండలిలో పెండింగ్లో ఉన్న 54 వేల క్లెయిమ్ల నిధులను వెంటనే విడుదల చేయాలని, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పోరాటంలో పాల్గొని ఈనెల 20న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్, జిల్లా కమిటీ సభ్యులు, మండల కోశాధికారి గుంజ రవీందర్, కరీముల్లా, బిక్షం, దుబాయ్ మేస్త్రి, ఈశ్వరయ్య, నరేష్, శివ, కరుణాకర్ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ బూత్ స్థాయి ప్రతినిధులు అప్రమత్తంగా పనిచేయాలి: కోరుకంటి చందర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం నియోజకవర్గంలోని ఎల్బీ నగర్ పట్టణ అధ్యక్షుడు మెతుకు దేవరాజ్, తిలక్నగర్ పట్టణ అధ్యక్షుడు చెలుకలపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు డివిజన్ల బూత్ స్థాయి ప్రతినిధుల సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సమావేశానికి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బూత్ స్థాయి ప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ గడువును ఎన్నికల సంఘం సవరించి, బూత్ స్థాయి అధికారుల ఇంటింటి సర్వేను ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో ప్రతి బూత్ స్థాయి ప్రతినిధి మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని, ఓటర్ల నమోదు, మార్పులు, సవరణల ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి బూత్లో పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు.అనంతరం రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మూల విజయరెడ్డి, సీనియర్ నాయకుడు నడిపెల్లి మురళీధర్రావు, 54వ డివిజన్ ఇన్చార్జి ఐ సత్యం, 40వ డివిజన్ ఇన్చార్జి తల్ల శ్యామ్, 45వ డివిజన్ ఇన్చార్జి దొమ్మేటి వాసు, మాజీ కార్పొరేటర్ నారాయణదాసు మారుతి, బీఆర్ఎస్ బూత్ స్థాయి ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రమణమూర్తిపై దాడిని ఖండిస్తూ సూర్యాపేటలో నిరసన.. భద్రత కల్పించాలని డిమాండ్..




సూర్యాపేట,టౌన్ 17: అక్షరం న్యూస్

హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి, రచయిత, హిందూ ఆధ్యాత్మికవేత్త విజయ విహారం రమణమూర్తిపై టెలివిజన్ ప్రత్యక్ష చర్చా కార్యక్రమం సందర్భంగా జరిగిన దాడిని ఖండిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా జైభారత్ బీసీ పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి వెంకన్న మాట్లాడుతూ, రమణమూర్తిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో భావ ప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, విమర్శించే హక్కు వంటి రాజ్యాంగబద్ధ హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు.రచయితలు, పాత్రికేయులు, సామాజిక విశ్లేషకులు సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమని, భిన్నాభిప్రాయాలను చర్చల ద్వారా ఎదుర్కోవాల్సింది పోయి హింస, బెదిరింపులు, భౌతిక దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.మత విశ్వాసాలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం సరికాదని, వాటిని ప్రశ్నించే రచయితలు, మేధావులు, సామాజిక విశ్లేషకులపై దాడులను తీవ్రంగా ఖండించాలని కోరారు. రమణమూర్తికి ప్రభుత్వం తక్షణమే భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వావిళ్ల రమేష్ గౌడ్, నవిల ఉపేందర్, గొడ్డలి నరసన్న, గంగారపు శ్రీను, బొల్లెద్దు వినయ్, మహేష్ చారి, దడిపల్లి వెంకట్, జర్నలిస్ట్ రమణ, ఖదిజ్ఞాసి రేణుక, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐ.పీ.ఎస్ విద్యార్థి



పెద్దపల్లి జిల్లా/ సుల్తానాబాద్/ జూలై 17, అక్షరం న్యూస్.

పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటిన స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ఎం. సంప్రీత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 12న సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జరిగిన 1000 మీటర్ల పరుగు పందెంలో సంప్రీత్ గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటాడు. ఈ విజయంతో ఈ నెల 18న మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అర్హతను దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి పాఠశాలకు, సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సత్యం, సతీష్ జ్యోతి తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## మియాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా ఎన్.జయరాం




శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి: మియాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా ఎన్.జయరాం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వారి నాయకత్వంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. వారికి మియాపూర్ పోలీస్ స్టేషన్ స్టాఫ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా ఏ.శ్రీధర్ కుమార్



శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా ఏ. శ్రీధర్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వారి నాయకత్వంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. వారికి చందానగర్ పోలీస్ స్టేషన్ స్టాఫ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్యాపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు కోరిన చైర్‌పర్సన్ నివేదిత..

- **యూజీడీ రోడ్ల మరమ్మతులకు వెంటనే ఆదేశాలు**



సూర్యాపేట/టౌన్ , జూలై 17: అక్షరం న్యూస్

సూర్యాపేట పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవిని కోరారు.శుక్రవారం హైదరాబాద్‌లో టీ.కే. శ్రీదేవిని కలిసి వినతిపత్రం అందజేసిన చైర్‌పర్సన్, పట్టణంలో మౌలిక వసతుల కల్పన, ఇంజనీరింగ్, పరిశుభ్రత విభాగాల్లో ఖాళీ పోస్టుల భర్తీ, తాగునీటి సరఫరా మెరుగుదల, భూగర్భ మురుగునీటి కాలువల పనుల అనంతరం రోడ్ల పునరుద్ధరణ, శ్రీ లింగమంతుల స్వామి గుట్ట చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేయాలని కోరారు. ఇంజనీరింగ్ విభాగంలో సాంకేతిక అధికారి, సహాయ ఇంజనీర్, పరిశుభ్రత విభాగంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై ప్రభావం పడుతోందని వివరించి, వీటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు.తాగునీటి సరఫరా మరింత మెరుగుపడేందుకు అదనపు పైప్‌లైన్ల ఏర్పాటుకు నిధులు అవసరమని పేర్కొన్నారు. అలాగే తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన శ్రీ లింగమంతుల స్వామి గుట్ట సమీపంలోని చెరువును సుందరీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే పట్టణానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని సూచించారు.భూగర్భ మురుగునీటి కాలువల పనుల కోసం తవ్విన రోడ్లను ఇప్పటికీ పూర్తిస్థాయిలో పునరుద్ధరించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కూడా ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన టీ.కే. శ్రీదేవి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి రోడ్ల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావాన్ని మొరిశెట్టి నివేదిత లక్ష్మాది వ్యక్తం చేశారు. పట్టణ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## ఖనిలో జోహార్లు ఎంచర్ల సాత్విక్ అని మార్మోగిన నినాదం







- **ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఎంచర్ల సాత్విక్ కి ఘననివాళులర్పించిన విద్యార్థి లోకం ..**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలం లింగాపూర్ మోడల్ స్కూల్లో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎంచర్ల సాత్విక్ కి ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ ఐధ్వర్యంలో విద్యార్థి లోకంతో కలిసి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మానవహారం నిర్మించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఎన్ ఎస్ యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి బైరిమల దుర్గ ప్రసాద్ లు మాట్లాడుతూ లింగాపూర్ మోడల్ స్కూల్లో క్రికెట్ ఆడుతుండగా బంతి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎంచెర్ల సాత్విక్ కు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో విద్యార్థి లోకంతో మానవహారం నిర్వహించి ఘన నివాళులర్పించడం జరిగిందని వారన్నారు. గత రెండు రోజుల క్రితం లింగాపూర్ మోడల్ స్కూల్ లో మరణించిన సాత్విక్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించిన పి ఈ టి ప్రిన్సిపాల్ ని వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్.యూ.ఐ , విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట నిరసన చెయ్యగా, పెద్దపెల్లి జిల్లా ఆర్డీఓ పోరాటానికి దిగివచ్చి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తానని మీడియా ముందు హామీ ఇవ్వడం జరిగిందని, బాధ కుటుంబానికి న్యాయం జరగడం కోసం కృషిచేసిన రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థి లోకం హాజరై ఎంచర్ల సాత్విక్ కి ఘన నివాళులు అర్పించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుంటూ సాగర్, సురేష్, ధనాల మహేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సిద్ధిపేట్ జిల్లా కార్యదర్శిగా పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ నియామకం..

- కష్టపడి ఎదిగిన
- కార్యకర్తలు జిల్లా
- కార్యదర్శి బాధ్యతలు..
- పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు..
- పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్..



BHARATIYA JANATA PARTY - TELANGANA
Siddipet District Committee

Date: 10.07.2026

As part of the Sangathan Parv, under the directions of Sri N. Ramchander Rao, BJP State President, the following District Office bearers are hereby announced:

| # | Designation | Name |
|---|---|---|
| 1 | District Vice President | Tekulapally Bal Reddy |
| 2 | District Vice President | Kistammagari Subhash Reddy |
| 3 | District Vice President | Thodupunuri Venkatesham |
| 4 | District Vice President | Kothapally Venugopal |
| 5 | District Vice President | Macharla Kumara Swamy Goud |
| 6 | District Vice President | Katta Bhagya Laxmi |
| 7 | District General Secretary | Nathi Mallesh Mudiraj |
| 8 | District General Secretary | Khammam Venkatesham |
| 9 | District General Secretary | Bureddygari Vibhishan Reddy |
| 10 | District Secretary | Paidipally Prudviraj |
| 11 | District Secretary | Vasara Yadamallu |
| 12 | District Secretary | Marati Babu |
| 13 | District Secretary | Madasu Venkat Goud |
| 14 | District Secretary | Jaligam Suresh |
| 15 | District Secretary | Giri Jyothi Reddy |
| 16 | Treasurer | Sriram Srikanth |
| 17 | Office Secretary | Gundla Janardan |
| 18 | Social Media Incharge | Muskala Sashidhar Reddy |
| 19 | Media Convenor | Gone Markandeyulu |
| 20 | IT Incharge | Mallam Sumathi |

(Byri Shankar Mudiraj)
BJP District President,
Siddipet District



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/జూలై 17/అక్షరం న్యూస్;–

భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట్ జిల్లా కార్యదర్శిగా పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ శుక్రవారం నియమితులయ్యారు.ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, సిద్ధిపేట్ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బోయినిపెల్లి ప్రవీణ్ రావు, గుర్రాల లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యార్థి దశలోనే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో చేరి విద్యార్థి సమస్యలపై ఉద్యమాలు చేపట్టిన పృథ్వీరాజ్ గౌడ్ 2009లో భారతీయ జనతా పార్టీలో చేరారు. గ్రామస్థాయి కార్యకర్తగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం క్రమశిక్షణ అంకితభావం, నిరంతర శ్రమతో జిల్లా కార్యదర్శి పదవి వరకు చేరింది.

పార్టీలో యువమోర్చా మండల అధ్యక్షుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువమోర్చా కార్యదర్శి, మండల ప్రధాన కార్యదర్శి, హనుమకొండ జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు, భీమదేవరపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు జిల్లా కౌన్సిల్ సభ్యుడు వంటి పలు కీలక బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. భీమదేవరపల్లి మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు నిరసనలు, సేవా కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు.ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుల్లో ఒకరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసే అవకాశం తన రాజకీయ జీవితంలో మరపురాని ఘట్టమని పృథ్వీరాజ్ గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలే నా అజెండా... సేవే నా లక్ష్యం. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత అంకితభావంతో పార్టీ బలోపేతానికి ప్రజా సేవకు నిరంతరం కృషి చేస్తాను అని తెలిపారు.

## రఘునాథపల్లి మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా బాలరాజు





జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) జులై 17 : జనగామ జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండల ఉప సర్పంచ్ ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా వెల్ది గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎల్లారెడ్డిగూడెం గ్రామ ఉప సర్పంచ్ పర్వత సుమన్, ఉపాధ్యక్షులుగా కన్నాయపల్లి గ్రామ ఉప సర్పంచ్ భాషాపాక శ్రీవాణి, సోమయ్యకుంట తండా ఉప సర్పంచ్ హలావత్ భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఫతేషాపూర్ గ్రామ ఉప సర్పంచ్ గడ్డం సందీప్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కాంచనపల్లి గ్రామ ఉప సర్పంచ్ మేకల జంపయ్య యాదవ్, కార్యదర్శులుగా కిలాషాపూర్ గ్రామ ఉప సర్పంచ్ బక్క సరిత మల్లేష్ యాదవ్, దాసన్నగూడెం గ్రామ ఉప సర్పంచ్ ఆరూరి కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా దేవర యాకన్న, ఇంజ వెంకటస్వామి, బాల్నే శ్రీనివాస్, బోనసి కొమరయ్య, చట్ల శ్రీనివాస్, చాగంటి యాదగిరిలను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఫోరం అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ, ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం మండలంలోని ప్రతి ఉప సర్పంచ్ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయిలో ఉప సర్పంచ్లకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి మండలానికి చెందిన ఉప సర్పంచ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సింగరేణి కళాకారులకు సంగీత వాయిద్యాలు, సాధన గది కేటాయించాలి

- **ఆర్జీ-2 ప్రధాన మహాప్రబంధకుడికి కళాకారుల వినతి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కళాకారులకు సంగీత వాయిద్య పరికరాలు, ప్రదర్శనల కోసం అవసరమైన వస్త్రాలను అందజేయడంతో పాటు సాధన కోసం సీఈఆర్ క్లబ్‌లో ప్రత్యేక గదిని కేటాయించాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్యకు సింగరేణి ఉద్యోగ కళాకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, క్రీడాకారులకు సంస్థ ఎన్నో ఏళ్లుగా క్రీడా సామగ్రిని అందజేస్తున్నప్పటికీ కళాకారులకు మాత్రం సంగీత వాయిద్యాలు, ఇతర అవసరమైన సామగ్రి అందించడం లేదన్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే సంస్థ నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, కోల్ ఇండియా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి సింగరేణికి పేరు ప్రతిష్ఠలు తీసుకొస్తున్నామని తెలిపారు. సింగరేణి దినోత్సవం, తెలంగాణ ఆవిర్భావ వేడుకలు, రక్షణ వారోత్సవాలు తదితర కార్యక్రమాల్లో ప్రదర్శనలు ఇస్తూ కార్మికుల్లో చైతన్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వార్షిక క్రీడా, సాంస్కృతిక పోటీలు ప్రారంభానికి ముందే కళాకారులకు సంగీత వాయిద్య పరికరాలు అందజేయడంతో పాటు సాధన కోసం ప్రత్యేక గదిని కేటాయించాలని వారు కోరగా, ప్రధాన మహాప్రబంధకుడు బండి వెంకటయ్య సానుకూలంగా స్పందించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కనకం రమణయ్య, ఉపాధ్యక్షుడు బోయిన రాజారాం, ప్రధాన కార్యదర్శి బుంభక్ రాకేష్, సంయుక్త కార్యదర్శి కోల కృష్ణస్వామి, సహాయ కార్యదర్శి తాళ్లపెల్లి నారాయణ, కోశాధికారి గీసల రామారావు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమిషన్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమీషనర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ లోని జ్యోతి భవన్ కు విచ్చేసినతెలంగాణ రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారిని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఉన్నారు.

# అమరుడు నాగన్న సంతాప సభ కరపత్రం ఆవిష్కరణ




జ్యోతినగర్ ఎన్ టి పి సి జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

ఈ నెల 19న నిర్వహించనున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షుడు అమరుడు కామ్రేడ్ నాగన్న సంతాప సభకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం జ్యోతినగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు చిలుక శంకర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాజాం గ్రామానికి చెందిన నాగన్న నిరుపేద గీత కార్మిక కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని తెలిపారు. రెండో తరగతి వరకు మాత్రమే చదివిన ఆయన, 1975లో అత్యవసర పరిస్థితి అమలైన కాలం నుంచి రైతాంగ పోరాటాల్లో పాల్గొంటూ విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. తన మధురమైన గాత్రంతో రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు, భూస్వాముల దౌర్జన్యాలను ప్రతిబింబించే పోరాట గీతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పించారని పేర్కొన్నారు. 1980 నాటికే కవి, గాయకుడిగా గుర్తింపు పొందిన నాగన్న, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కానూరి వెంకటేశ్వరరావు, రామారావు సాన్నిధ్యంలో ఎదిగి, రాష్ట్ర అధ్యక్షుడిగా పలుదశాబ్దాల పాటు సేవలందించారని తెలిపారు. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న నాగన్న, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ సమాఖ్య గౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజా ఉద్యమాలకు అంకితభావంతో పనిచేశారని చెప్పారు. ఈ నెల 3న ఆయన మరణించడం ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో, ముఖ్యంగా బొగ్గుగని ప్రాంతంతో నాగన్నకు నాలుగు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని, కార్మిక ఉద్యమాలు, బహిరంగ సభల్లో తన గేయాలతో కార్మికులను చైతన్యపరిచారని తెలిపారు. ఆయన ఆలపించిన అనేక పోరాట గీతాలు భవిష్యత్ తరాలను కూడా ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు జ్యోతినగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం వద్ద నిర్వహించే నాగన్న సంతాప సభకు ప్రజలు, కార్మికులు, కవులు, రచయితలు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించాలని పిలుపునిచ్చారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో బి. బుచ్చన్న, పి. స్వామి, ఆర్. రాయమల్లు, పి. వెంకటస్వామి, చందు, డి. నర్సయ్య, చిరంజీవి, మహేందర్ పాల్గొన్నారు.

# రామగుండంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి సంతకాల ఉద్యమం







- **స్థల సేకరణ పూర్తి చేసి వెంటనే నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వంద పడకల ఉద్యోగుల రాష్ట్ర బీమా ఆస్పత్రి నిర్మాణం కోసం స్థల సేకరణను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన కూడలిలో సంతకాల సేకరణ చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వేదిక ప్రతినిధులు మద్దెల దినేష్, అయిత శివకుమార్, గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ, 2018లో కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.150 కోట్ల నిధులను మంజూరు చేసినప్పటికీ ఎనిమిదేళ్లు గడిచినా స్థల సేకరణ పూర్తికాకపోవడం వల్ల ఆస్పత్రి నిర్మాణం ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల వేలాది మంది కార్మికులు మెరుగైన వైద్య సేవలకు దూరమవుతున్నారని విమర్శించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రత కోసం ఉద్యోగుల రాష్ట్ర బీమా ఆస్పత్రి అత్యవసరమని, దీని నిర్మాణం పూర్తయితే వేలాది మంది కార్మిక కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. 2028 జనవరి 31లోపు సమగ్ర ప్రణాళిక నివేదిక సిద్ధం చేసి ఆస్పత్రి నిర్మాణం ప్రారంభించకపోతే కేంద్రం మంజూరు చేసిన నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల జిల్లా యంత్రాంగం వెంటనే స్థల సేకరణ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు ఉద్యమాలను నిరంతరం కొనసాగిస్తామని హెచ్చరించిన నాయకులు, హైదరాబాద్ ప్రాంతీయ ఉద్యోగుల రాష్ట్ర బీమా కార్యాలయ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకుని నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి. రమేష్ కుమార్, వై. లెనిన్, ఎం.ఎ. గౌస్, కంకటి రవి గౌడ్, లంక సురేష్, ఇందారపు సునీత, గాధం సరితలక్ష్మి, కొండూరి రమాదేవి, కంపెల సుశీల, జనగామ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల హామీలు వెంటనే అమలు చేయాలి

- **ఆగస్టు 15న భీమదేవరపల్లికి గీతన్నల చైతన్య యాత్ర..**



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 17/అక్షరం న్యూస్;-

ఎన్నికల సమయంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) జిల్లా అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో శుక్రవారం మండల అధ్యక్షుడు బుర్ర సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో గీతన్నల చైతన్య యాత్ర బస్సు యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌను సాంబయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల పెన్షన్‌ను రూ.4 వేలకు ప్రమాద మరణాల ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచుతామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. వృత్తి ప్రమాద బాధితులకు చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని నీరా తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం అందించాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే గీతన్నల చైతన్య యాత్ర ఆగస్టు 2న మహబూబాబాద్ (మానుకోట)లో ప్రారంభమై, ఆగస్టు 18న హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈ యాత్ర ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటలకు భీమదేవరపల్లి మండల కేంద్రానికి చేరుకుని అక్కడి నుంచి ఎల్కతుర్తి, హసన్‌పర్తి మీదుగా భూపాలపల్లి జిల్లాకు సాగుతుందని చెప్పారు. అనంతరం ఆగస్టు 17న ధర్మసాగర్, ఐనవోలు, వర్ధన్నపేట మండలాల్లో యాత్ర కొనసాగుతుందని వివరించారు.

గీత కార్మికుల సమస్యలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ఉద్యమంలో సేవలందించిన అమరులను స్మరించుకుంటూ నిర్వహించే ఈ యాత్రలో గీత కార్మికులు, మేధావులు,కవులు, కళాకారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి గౌడ్, కోతి సాంబరాజు గౌడ్, ఆముదాలపల్లి మల్లేశం, మోటపోతుల రాజు గౌడ్, వలాల గంగాధర్ గౌడ్, కారంగుల రవి గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్, చింత మధు గౌడ్, ముంజ విజేందర్ గౌడ్, జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, సారా వెంకటేష్ గౌడ్, కోటగిరి రాజు గౌడ్, నాతి శాంతికుమార్ గౌడ్, మండల నాయకులు, గ్రామ సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి పి.ఏ.సి.ఎస్ మొదటి పాలకవర్గ సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా / అక్షరం న్యూస్ / యాదగిరిగుట్ట / జూలై 17 / : శుక్రవారం రోజు తుర్కపల్లి మండల కేంద్రంలోని పి.ఏ.సి.ఎస్ కార్యాలయంలో చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్ అధ్యక్షతన మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చైర్మన్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, "జిల్లాలోనే తుర్కపల్లి మండల పి ఏ సి ఎస్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అన్ని రకాలుగా సొసైటీని అభివృద్ధి చేస్తాం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూస్తాం అని తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.ఓ నాగార్జున, ఏ.డి.సి.ఓ రాంనర్సయ్య, ఎఫ్.డి.ఓ మహేశ్వరి, సెక్రెటరీ రమేష్, జనార్ధన్, డైరెక్టర్లు సుదర్శన్, బిక్షపతి, సతీష్, నారాయణరెడ్డి, హనుమంతు నాయక్, శ్రీనివాస్, రాజు, రవి, వినోద్ నాయక్, మహేష్, లలిత, లక్ష్మి, సిబ్బంది లక్ష్మణ్, స్వామి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- దారుణంగా సంక్షేమ గురుకుల హాస్టళ్ల పరిస్థితి.
- పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఆర్. ఉదయ్.



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 17 / : విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేసి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా కార్యదర్శి ఆర్. ఉదయ్ డిమాండ్ చేశారు. యాదాద్రి జిల్లా ఆలేరులో జరిగిన పీడీఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అనేక సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చాలా హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు హాస్టల్ ఆవరణ బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది విద్యార్థుల భద్రతకు, ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టళ్లలో తాగునీరు, పరిశుభ్రత, విద్యుత్, భోజనం, భద్రత వంటి కనీస సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునే పరిస్థితులను ప్రభుత్వం కల్పించాల్సిన బాధ్యత ఉందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఫీజుల పేరుతో దోచుకుంటున్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి అందుబాటు ధరలో నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను వెంటనే గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు యాజమాన్యాలతో కుమ్మక్కై నిబంధనల ఉల్లంఘనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులపై కూడా ప్రభుత్వం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్. ఉదయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు విద్యను ప్రోత్సహించే విధానాలను విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లను బలోపేతం చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్, నాయకులు ప్రణయ్, దార చందు, భాను, తమ్మడి చరణ్, బన్నీ, లవన్, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ నరేష్ కుమారుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీజేఏ అధ్యక్షుడు శానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 17 / : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల నవ తెలంగాణ రిపోర్టర్ పుల్లే నరేష్ యాదవ్ కుమారుడు జస్వంత్ యాదవ్ మొదటి జన్మదిన వేడుకలకు తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా హాజరై కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సుర్వంగ శ్రీనివాస్, చందు, విక్రం, రమేష్, స్వామి, నాగరాజు, పరశురాములు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# లప్ప నాయక్ తండా వాసుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

- లప్ప నాయక్ తండా, రాళ్ల జనగాం గ్రామాల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్.
- ఆకట్టుకున్న సంప్రదాయ ఆహారం జొన్న రొట్టె సోలాయ్ తో అల్పాహారం చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 17 / : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని లప్ప నాయక్ తండా, రాళ్ల జనగాం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి నడుస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మార్నింగ్ వాక్ అనంతరం తాండ వాసుల తో కలసి సంప్రదాయ ఆహారం జొన్న రొట్టె సోలాయ్ తో సామూహికంగా అల్పాహారం చేశారు. ముందుగా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల భూ నిర్వాసితులుగా మారిన లప్ప నాయక్ తండా వాసులకు దాతర్‌పల్లి సమీపంలో కేటాయించిన పునరావాస స్థలాన్ని ప్రభుత్వ విప్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తండా ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భూ నిర్వాసితులకు అన్ని సౌకర్యాలతో కూడిన నివాస ప్రాంతాన్ని ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ఈ నెలలోనే ప్లాట్లను తండా వాసులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వారిని నీళ్లలో ముంచగ ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ అవసరమైన అన్ని పనులను వేగంగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాళ్ల జనగాం, లప్ప నాయక్ తండా గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో స్వచ్ఛమైన తాగునీరు కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లప్ప నాయక్ తండా వాసులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ఘన స్వాగతం పలికి, గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఓటు మన రాజ్యాంగ హక్కు

- హక్కులను కాపాడే ఒక గొప్ప ఆయుధం.
- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 17 / అక్షరం న్యూస్ -:

భారత రాజ్యాంగ ఆర్టికల్ 326 ప్రకారం 18 ఏళ్లు దాటిన ప్రతి భారత పౌరుడు కి ఓటు వేసి హక్కు ఉందని సమాజం మార్పు కోసం పారదర్శకమైన ప్రజాస్వామ్యం కోసం ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కుని రక్షించుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ జాబితా ప్రత్యేక సామాగ్రా సవరణ ఎస్ ఐ ఆర్ జూన్ 25 నుండి జులై 24వ వరకు ఉన్న గడవును ఆగస్టు 3 వరుకు పొడిగిస్తూ స్టేట్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఉత్తర్వులు జారీ చేశారని. నిర్దిత సమయంలో మీరు మీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఒకవేళ చేసుకోకపోతే మీరు మీ ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని కావున ప్రజాస్వామ్యం రక్షణ కోసం పీడిత ప్రజల హక్కుల సాధన కోసం ఓటు హక్కును ఆయుధంగా మలుచుకోవాలని. మీ ఓటు కాపాడుకోని రాజ్యాంగా స్ఫూర్తిని రక్షించుకునే అవసరం ఎంతైనా ఉందని ఓటు కోల్పోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని తప్పనిసరిగా తమ ఓటుని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని. బి ఎల్ ఓ లు ఇచ్చిన ఏన్యూమరేషన్ ఫరాలను నింపి తిరిగి బి ఎల్ వో లకు తిరిగి అందించి సహకరించాలని నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి కాశి విశ్వనాథం, మంచి కంటి వెంకయ్య, జుబేద్ ఆలం, ఇర్ఫాన్, యకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ఏ-6 నిందితుడు బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్ అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 17 / అక్షరం న్యూస్ -:

కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి సంబంధించిన కేసులో ఏ -6 నిందితుడు, బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్‌ను కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన కేసు వివరాలను కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు మైనర్ బాలికను కొత్తగూడెం పాత డిపో ప్రాంతంలోని ఒక గదికి తీసుకెళ్లిన సమయంలో, ఆ గదిలో నిందితులకు ఆశ్రయం కల్పించిన ఏ-6 బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఈ ఘటనకు సంబంధించి బాధితురాలి తల్లి 11.07.2026న కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఏ-6 నిందితుడు వెంకటేష్‌ను కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.

## సామాజిక న్యాయమే నా లక్ష్యం

- -నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తాం.
- -తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇన్‌చార్జ్ సలేంద్ర కొమరయ్య.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / జూలై 17 / అక్షరం న్యూస్ -:

పెద్దపల్లి రాజకీయాల్లో బలమైన ముద్ర వేసే దిశగా తెలంగాణ రక్షణ సేన అడుగులు వేస్తోంది. పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమరయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ కీలక బాధ్యతలను తనకు అప్పగించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, బీసీల పక్షపాతిగా ఆమె చేస్తున్న కృషిని కొనియాడారు. గురువారం అధికారికంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సలేంద్ర కొమరయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా జిల్లాలో అగ్రవర్ణాల నాయకత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ, అణచివేత ధోరణిని అవలంబించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బీసీ బిడ్డకు పెద్దపల్లి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడం ద్వారా కవిత సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని, బీసీలకు 50 శాతం రాజకీయ వాటాను కల్పిస్తామన్న ఆమె హామీ వెనుకబడిన వర్గాలకు కొత్త ఆశను కల్పించిందని ఆయన పేర్కొన్నారు. పార్టీ అధినేత్రి కవిత నాయకత్వంలో వెనుకబడిన తరగతుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పాంచజన్యం పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా అయితే వెనకడుగు వేయకుండా పోరాటం చేశామో అదే స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వచ్చే వరకు పార్టీ అధినేత్రి కవితకు అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. నియోజకవర్గంలోని ఉద్యమకారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాలన్నింటినీ సమన్వయం చేసుకుంటూ, పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రక్షణ సేన పార్టీని పెద్దపల్లిలో శక్తివంతమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతామని సలేంద్ర కొమరయ్య ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమరయ్య నియమించడం పట్ల ఆ పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంఘం నేత ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. అనేక ఉద్యమాల్లో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, పార్టీ బలోపేతానికి సలేంద్ర కొమరయ్య అందించిన సహకారం అభినందనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొంటూ, జిల్లా రక్షణ సేన శ్రేణుల తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలోబొంగోని శంకరయ్య గౌడ్, ఉస్తాం శ్రీనివాస్ ముదిరాజ్, బొంకూరి సుభాష్, కల్వల తిరుపతి, చిట్టుమల్ల హనుమాండ్లు, చిలుక ఆనంద్, గడ్డం వెంకటేష్, ఎంచెర్ల స్వామి, పిల్లి శివ, పల్లె శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, రాజ్ కుమార్ యాదవ్, విశ్వతేజ, కల్వల రవీందర్, కారుపాకాల రాజేందర్, కారుపాకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరకత శివాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారి వాసుదేవ నాయుడు ప్రత్యేక పూజలు.



రంగారెడ్డి జిల్లా / శంకర్‌పల్లి / జులై 17 / అక్షరం న్యూస్ -: శంకర్పల్లి మండలం పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన అధికారి వాసుదేవ నాయుడు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కడకంచి కుమార్ యాదవ్ టిటిడి అధికారిని స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా టిటిడి అధికారి మాట్లాడుతూ పురాతన శివలింగాన్ని దర్శించుకుని అభిషేకాలు నిర్వహించడం గొప్ప అనుభూతి కలిగిందని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి





- సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / జూలై 17 / అక్షరం న్యూస్ –:

వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల షెడ్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు.

పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు, దర్యాప్తు సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని, సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య అందుబాటులో ఉన్న సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

పోలీస్ స్టేషన్‌లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్--100కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు అండగా నిలవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీతో పాటు అధికారులు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్సై రమాదేవి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# రూ.3 కోట్లతో బంధం చెరువు మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి

- తీగల వంతెన నిర్మాణం..
- అదనపు నిధులు కూడా తీసుకొస్తాం..
- ప్రభుత్వ విప్ విజయరమణరావు..



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / జూలై 17 / అక్షరం న్యూస్ –:

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ రూ.3 కోట్ల వ్యయంతో పెద్దపల్లి బంధం చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, సంబంధిత అధికారులతో కలిసి మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విజయరమణరావు మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రాన్ని అందించాలనే లక్ష్యంతో బంధం చెరువు కట్టను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. చెరువు అందాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక ఆకర్షణగా తీగల వంతెన సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. దీనికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడొద్దని కాంట్రాక్టర్‌కు సూచించారు. చెరువు కట్ట అభివృద్ధికి అవసరమైతే అదనపు నిధులు కూడా తీసుకొస్తామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, పెద్దపల్లి పట్టణాన్ని దశలవారీగా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దే దిశగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని విజయరమణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, స్థానిక కౌన్సిలర్ పూరెళ్ల శైలజ సుధాకర్, సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్ర సామాజిక భద్రత కల్పించాలి: బీఎంఎస్ ఎన్టీపీసీ నాయకుడు త్రిదండపాణి శ్రీనివాస్




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అసంఘటిత కార్మికులకు సమర్థవంతమైన సామాజిక భద్రతా వ్యవస్థ అందుబాటులో లేకపోవడంతో లక్షలాది మంది కార్మికులు సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరమవుతున్నారని బీఎంఎస్ ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాణి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ ఎథకాలు సరైన పర్యవేక్షణ లేకపోవడం, కార్మికుల్లో అవగాహన కొరవడడం వల్ల నిజంగా అర్హులైన వారికి ప్రయోజనాలు అందడం లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా అసంఘటిత రంగంలోని అనేక వర్గాల కార్మికులు ఇప్పటికీ దోపిడీకి గురవుతూనే ఉన్నారని పేర్కొన్నారు. సామాజిక భద్రత ఉద్యోగంలో ఉన్నప్పుడు మాత్రమే కాకుండా, పదవీ విరమణ అనంతరం కూడా కార్మికుడికి జీవితాంతం అవసరమయ్యే హక్కు అని అన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఇలా అన్ని రంగాల కార్మికులకు బలమైన సామాజిక భద్రతా వ్యవస్థ ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐసీ పరిధిని విస్తరించేలా వేతన పరిమితిని కేంద్ర ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈపీఎఫ్‌లో కూడా వేతన పరిమితి కారణంగా అనేక మంది కార్మికులు పూర్తి ప్రయోజనాలు పొందలేకపోతున్నారని, ఆ పరిమితిని ఎత్తివేస్తే భవిష్యత్తులో వారికి మెరుగైన పెన్షన్ లభించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈపీఎఫ్ పెన్షన్ పెంపు కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పదవీ విరమణ పొందిన కార్మికుల్లో చాలామంది న్యాయం జరగకుండానే మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి జీవితాంతం శ్రమించిన కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత మానవీయ దృక్పథంతో వ్యవహరించి, సామాజిక భద్రతా పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, పెన్షన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీఎంఎస్ ఎన్టీపీసీ నాయకుడు త్రిదండపాణి శ్రీనివాస్ ప్రభుత్వాలను కోరారు.

# బిసిఏ అమలే లక్ష్యం రాజీలేనిపోరాటం

- ఓట్లప్పుడే ముదిరాజులు గుర్తొస్తారా . న్యాయం ఎప్పుడు
- ప్రభుత్వాల వైఖరిపై భగ్గుమన్న డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్.
- హామీలే తప్ప బీసీ-ఏ అమలు మాత్రం శూన్యమన్న విమర్శ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 17/అక్షరం న్యూస్: స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రభుత్వాలు మారాయి. పాలకులుమారా రు. రాజకీయపార్టీలుమారాయి. కానీ ము దిరాజ్ జాతి పరిస్థితి మాత్రం ఆశించిన స్థా యిలో మారలేదని తెలంగాణ ప్రభుత్వ ముదిరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు,రాజనీతి శాస్త్ర నిపుణులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చే శారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమ లులో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆయన విమర్శించారు. ముదిరాజ్ జాతికి కామారె డ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం జి ఓ ఎం ఎస్ నెంబర్.15 (2009) అమలు చేసి బి స ఏ లో చేర్చాలనే డిమాండ్‌ను ప్రభు త్వం వెంటనే నెరవేర్చాలనికోరారు. పదవు లు, రాజకీయ ప్రయోజనాల కోసం కాదు. రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసమే త మ ఉద్యమమని స్పష్టం చేశారు.

బి ప్రభుత్వ సర్వే ప్రకారం అత్యంత వెనుక బడిన వర్గాల్లో ముదిరాజ్ జాతి

ప్రభుత్వ సామాజిక సర్వేల్లో ముదిరాజ్ జా తి విద్య, ఉపాధి, ఉద్యోగాలు,ఆర్థిక స్థితి,రా జకీయ ప్రాతినిధ్యం, మత్స్యకార హక్కులు సంక్షేమ పథకాల అమలులోఅత్యంతవెను కబడిన వర్గాల్లో ఉన్నట్లు పేర్కొన్నారని డా క్టర్ భట్టు విఠల్ తెలిపారు. అలాంటి పరిస్థి తి ఉన్నప్పటికీ హక్కుల అమలుపై ప్రభు త్వాలు స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవ డం బాధాకరమన్నారు. బి గ్రామీణ ప్రాంతాల్లో దయనీయ ఆర్థిక పరి స్థితి. గ్రామీణ ప్రాంతాల్లోని ముదిరాజ్ కుటుంబా లు ఇప్పటికీ కూలి పనులు, చిన్నచిన్న సం ప్రదాయ వృత్తులు, చేపల వేట వంటి ఉపా ధిపైనే ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపా రు. స్థిరమైన ఆదాయంలేక అప్పుల భారం, నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులతో అనేక కు టుంబాలు జీవన పోరాటం సాగిస్తున్నాయ ని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రక టించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూ డా పూర్తిస్థాయిలోఅందడంలేదని అన్నారు బి విద్య లేక యువత దుస్థితి. చిన్నాభిన్న మైన కుటుంబాల భవిష్యత్తు:విద్యాఅవకాశాలు, ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం లేకపోవడంతో ముదిరాజ్ యువత తీవ్ర ని రాశలో ఉందని పేర్కొన్నారు. ఉన్నత విద్య కు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారుతు న్నాయని, ఉపాధి అవకాశాలు లేక చాలా మంది యువకులు వలసలువెళ్లాల్సిన పరి స్థితి ఏర్పడిందన్నారు. గ్రామాల్లో అనేక కు టుంబాలు పేదరికంతో చిన్నాభిన్నమవుతు న్నాయని, యువత భవిష్యత్తును కాపాడా లంటే బి సి ఏ అమలుపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బిరాజ్యాంగ హక్కులుసాధించే వరకు ఉద్య మం ఆగదు:ముదిరాజ్ జాతికి రాజ్యాంగం కల్పించిన హక్కులు పూర్తిస్థాయిలో అమలయ్యే వర కు రాజీపడే ప్రసక్తే లేదనిడాక్టర్ భట్టు విఠల్ స్పష్టం చేశారు. విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రిజర్వేషన్లు, మత్స్యకార హక్కులు, రాజకీ య ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల అమలు లో సమాన అవకాశాలు కల్పించాలని కో రారు. బిఓట్లప్పుడే గుర్తొస్తారా.. హక్కుల అమలు లో ఎందుకు వెనుకడుగు? ఎన్నికలసమయంలోముదిరాజ్‌లను గుర్తు చేసుకునే రాజకీయ నాయకులు, హక్కుల అమలు విషయానికి వస్తే ఎందుకు వెనక్కి తగ్గుతున్నారని ప్రశ్నించారు. హామీలతో కా లం గడపడం కాకుండా బిసి ఏ అమలుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాల ని డిమాండ్ చేశారు. బిఆర్.కృష్ణయ్య, మందకృష్ణమాదిగమద్దతురాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, ఎంఆ ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మం ద కృష్ణ మాదిగతో పాటుపలువురు సామా జిక ఉద్యమకారులు ముదిరాజ్ ఉద్యమా నికి సంపూర్ణ మద్దతు ప్రకటించడం ఉద్య మానికి మరింత బలం చేకూర్చిందని తెలిపారు.– రాష్ట్రవ్యాప్తంగా మహా ఉద్యమానికి శ్రీ కారం:రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ఉద్యమకారు లు, మేధావులు, యువత, ఉద్యోగ సంఘా లు, ప్రజాసంఘాలను ఏకం చేసి బి సి ఏ సాధనే లక్ష్యంగా ప్రజాస్వామ్యబద్ధ ఉద్య మాన్ని మరింత విస్తృతం చేస్తామని డాక్టర్ భట్టువిఠల్ ముదిరాజ్ తెలిపారు. ప్రభు త్వంవెంటనేముదిరాజ్ జాతిహక్కుల అం శంపై సానుకూలంగా స్పందించి న్యాయమై న నిర్ణయంతీసుకోవాలని,ముదిరాజ్ యు వత భవిష్యత్తు, సామాజిక న్యాయం, రా జ్యాంగబద్ధ హక్కుల సాధనే తమ అంతి మ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర ఉమ్రయాత్రికులకుఘన సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 17/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆ ధ్వర్యంలో పవిత్రమైన ఉమ్ర యాత్రకు బ యలుదేరిన ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఉపా ధ్యక్షులు సయ్యద్ మీర్ వారి కుమారుడు సయ్యద్ సమీర్ సర్దార్ నుకమిటీసభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించి, శాలువాల తో సత్కరించి ఆప్యాయంగా వీడ్కోలు ప లికారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వారు పవిత్ర ఉమ్ర యాత్ర ను విజయవంతంగా పూర్తి చేసి, క్షేమంగా తిరిగి రావాలనిఅల్లాహ్‌ను ప్రార్థించారు. అ లాగే వారి ఉమ్రయాత్ర అంగీకరించబడాల ని(ఉమ్ర మక్బూల్ కావాలని), వారికి వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్యం,ఆయురారోగ్యాలు,సుఖశాంతులుప్రసాదించాలనిఅల్లా హ్ తో దువాచేశారు. ఈకార్యక్రమంలోఎల్లా రెడ్డి ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు షేక్ గయాజుద్దీన్, ఉపాధ్యక్షుడు ముకర్రం అలీ, సభ్యులు అహ్మద్ పాషా, ఖాజాపాషా, సాధి ఖ్, నయీమ్ ,మక్సుద్,సమీర్ ,యూనుస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ శేరిలింగంపల్లి ఇన్చార్జిగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

- జర్నలిస్టులకు చంద్రశేఖర్ ప్రసాద్ 'భరోసా'

శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి టిఆర్ఎస్ ఇన్చార్జిగా నియమించినందుకు టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికలలో పోటీ చేసి కార్పొరేటర్ సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇకపై పార్టీ ప్రతిష్ట కొరకు అహర్నిశలు కృషి చేస్తానని మీడియా సమావేశంలో తెలిపారు. శేరిలింగంపల్లి వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం టీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి అధ్యక్షుడు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ భారీ ప్రకటన చేశారు. నియోజకవర్గ పరిధిలోని అందరు జర్నలిస్టులకు ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తానని, దానికి అవసరమైన పూర్తి బీమా ప్రీమియంను తానే భరిస్తానని ఆయన ప్రకటించారు. ఇటీవల టీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విడుదల చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జిల తొలి జాబితాలో చోటు దక్కించుకున్న చంద్రశేఖర్ ప్రసాద్ శుక్రవారం మియాపూర్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారు.



# భూ రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి





- ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పంటల మార్పిడి చేపట్టాలి.
- ప్రీ-ప్రైమరీ ప్రవేశాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 17 / అక్షరం న్యూస్ -:

జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం పాల్వంచ మండలంలో విస్తృతంగా పర్యటించి సారేకల్లు గ్రామంలో భూ రీ-సర్వే పనులను పరిశీలించారు. అనంతరం కోడిపుంజుల వాగు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌నీనో ప్రభావంపై రైతుల అవగాహన సదస్సులో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం కరకవాగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు, ప్రీ-ప్రైమరీ ప్రవేశాలపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.





ముందుగా సారేకల్లు గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులను పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమం ద్వారా భూముల హద్దులు ఖచ్చితంగా నిర్ధారించబడటంతో పాటు భూ రికార్డులు నవీకరించబడతాయని తెలిపారు. దీనివల్ల భూ వివాదాల పరిష్కారానికి దోహదపడటంతో పాటు భూ యజమానులకు పారదర్శకమైన రికార్డులు అందుబాటులోకి వస్తాయని అన్నారు . సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సర్వే నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలతో సమన్వయం చేసుకుంటూ నిబంధనలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలని సూచించారు. అధికారులు సారేకల్లు గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 28 సర్వే నంబర్లలో 84 ఎకరాల మేర భూ రీ-సర్వే కొనసాగుతోందని, రెండు రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్‌కు వివరించారు.



అనంతరం కోడిపుంజుల వాగు గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నీనో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గడంతో పాటు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా సజ్జలు, రాగులు, జొన్నలు, కొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలు, కంది, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగుపై దృష్టి సారించాలని, పంటల వైవిధ్యీకరణ, నీటి పొదుపు, శాస్త్రీయ సాగు విధానాలను అనుసరించడం ద్వారా ఎల్‌నీనో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనలను పాటిస్తూ సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.



అనంతరం కరకవాగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి, ప్రతిరోజూ నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన విధానం, అభ్యాస స్థాయిని పరిశీలించారు. ఐదో తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్‌లో మాట్లాడించి వారి భాషా నైపుణ్యాలను పరీక్షించారు. విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా ప్రావీణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రీ-ప్రైమరీ తరగతి గదిని పరిశీలించిన కలెక్టర్, ఆ విభాగంలో 20 మంది విద్యార్థులు ఉండాల్సిన లక్ష్యానికి గాను ప్రస్తుతం 14 మంది మాత్రమే చేరినట్లు గుర్తించారు. మిగిలిన విద్యార్థుల చేరికల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి, రెండు రోజుల్లో ప్రీ-ప్రైమరీ ప్రవేశాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు, బోధన నాణ్యత, అభ్యాస ఫలితాల మెరుగుదలకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం ఆర్డీవో మధు, పాల్వంచ తహసీల్దార్ ధారాప్రసాద్, కోడిపుంజుల వాగు గ్రామ సర్పంచ్ మహేశ్వరి, సర్వే అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, రైతులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కన్నవారి కంట కన్నీరే సకల అనర్థాలకు మూలం షేక్ అబ్దుల్ బాసిత్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 17 / అక్షరం న్యూస్ -:

మన ఉనికి కి మూలాధారమైన తల్లిదండ్రుల సేవ లోనే మనందరి సుఖసంతోషాలు దాగి ఉన్నాయని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు ప్రముఖ మోటివేషన్ల స్పీకర్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.

పవిత్ర శుక్రవారం సందర్భంగా నేడు మెదర బస్తి, గణేష్ టెంపుల్ పరిదిలో కల "మస్జిద్ ఏ వహీద్ " జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, మనిషి ఆయువు, ఆరోగ్య, ఐశ్వర్యాల వృద్ధి తల్లిదండ్రుల సేవ లో దాగి ఉన్నాయని ప్రవక్త ముహమ్మద్ తెలిపారని తమ సంతానం సుఖసంతోషాల కోసం, వారి భవిష్యత్తు భవ్యంగా ఉండాలని తమ సర్వస్వాన్ని త్యాగం చేసే తల్లిదండ్రుల పట్ల మంచితనం తో వ్యవహరించాలని సృష్టి కర్త అల్లాహ్ ఖురాన్ లో ఆదేశించడని అన్నారు.వారు ముసలి వారైతే, వారిని "ఉఫ్," అని కూడా అనరాదని వారితో కసురుకుంటు సమాదానం ఇవ్వరాదని, బాల్యం లో వారు ఎలాగైతే వాత్యల్యం ప్రేమతో వ్యవహరించారో అలా సంతానం వ్యవహరించాలి కోరారు. మన తల్లిదండ్రులతో పాటు ఇతరుల తల్లిదండ్రులను కూడా గౌరవించడం నిజమైన ఆరాధన అని అన్నారు.ఆధ్యాత్మికత అంటే కేవలం నమాజ్, రోజా హజ్ లు మాత్రమే కాదని మన సంబంధితులతో మన వ్యవహారాలు కూడా మనకు పుణ్యాలు ప్రాసాదించే మార్గాలని అన్నారు.ప్రతి ధర్మం కన్నవారి కంట కన్నీరు పెట్టించరాదని బోధిస్తున్నాయని, తండ్రి ఇచ్చి మాట కోసం పద్నాలుగు సంవత్సరాలు రాజ్యాన్ని వదలి వనవాసం చేసిన రాముడు.అంధులైన తల్లిదండ్రులను కావాడిలో మోసుకొని తీర్థయాత్రలు చేయించిన శ్రావణుడు,"తల్లి పాదాల చెంత స్వర్గం ఉంది "తండ్రి సంతోషంలోనే దేవుని సంతోషం దాగి ఉందని చెప్పిన ప్రవక్త ముహమ్మద్ సల్లేల్లాహు అలైహి వస్సలం బోధనలను ఆదర్శంగా తీసుకొని కన్న తల్లిదండ్రులకు సేవ చేసి వారి ఋణం తీర్చుకోవాలి అని బోధనలను ఆదర్శం గా తీసుకుని మనం మన కన్నవారికి సేవ చేస్తే జీవితం తరిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ మౌలానా, జమాతే ఇస్లామి పట్టణ అధ్యక్షుడు షారుఖ్, గాజి సలావుద్దీన్, అజ్వర్ బేగ్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 17/అక్షరం న్యూస్:సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పం టలు వృద్ధి చెందాలని కోరుతూఎల్లారెడ్డి ప ట్టణ కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం వెల్ఫేర్ క మిటీ ఆధ్వర్యంలో, శు క్రవారంముస్లిం సోద రులు ప్రత్యేక నమాజ్ ఎ ఇస్థిసాక్ (ప్రత్యేక వర్ష ప్రార్ధన)నిర్వహించారు.అనంతకరుణా మయుడు,అపార కృపాశీలుడైన అల్లాహ్ తన అపార కరుణతో సమృద్ధిగావర్షాలు ప్ర సాదించి, పంటలు పుష్కలంగా పండించా లని, ప్రజలతో పాటు పశు పక్షాదులు ఎదు ర్కొంటున్నతీవ్రనీటి ఇబ్బందులను తొలగిం చాలనిఅల్లాహ్ తో వేడుకున్నారు. అల్లాహ్ పై పూర్తి నమ్మకంతో నిర్వహించిన ఈ ప్రార్ధ న అల్లాహ్ తప్పక ఆలకిస్తాడని, సమృద్ధిగా వర్షాలుకురుస్తాయని వారుఆశాభావాన్నవ్యక్తం చేశారు.ఈ ప్రత్యేక కార్యక్రమం లో ఎల్లా రెడ్డిపట్టణకేంద్రానికి చెందినముస్లింమత పె ద్దలు,ముస్లింసోదరులతో పాటుయువకు లుచిన్నారులుభారీసంఖ్యలో పాల్గొన్నారు.

# వరికి బదులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి

- ఏఈఓ.



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 17/అక్షరం న్యూస్:-

ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాల నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సూచించారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ నీటితో అధిక దిగుబడులు ఇచ్చే కంది, పెసలు, మినుములు, బొబ్బర్లు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.

వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ప్రేమ్‌రాజ్ ఏకగ్రీవ ఎన్నిక

- ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సంక్షేమమే లక్ష్యమని నూతన అధ్యక్షుడి ప్రేమ్ రాజు



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై17/అక్షరం న్యూస్:-

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డీఆర్ డీఏ

కార్యాలయంలో శుక్రవారం జిల్లా ప్రాజెక్టు నిర్వాహకుడు చౌహాన్ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు.

ఈ ఎన్నికల్లో రేగొండ మండలంలో అసిస్టెంట్ప్రాజెక్టు మేనేజర్ ( ఏ పిఎం) నిర్వాహకుడిగా పనిచేస్తున్న హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామానికి చెందిన వోసుకుల ప్రేమ్‌రాజ్ జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సంఘం ఉపాధ్యక్షుడిగా రాజలింగం (పలిమెల మండలం) కార్యదర్శిగా పసరగొండ మంజుల (టేకుమట్ల మండలం) ఉప కార్యదర్శిగా సంతోషం పద్మ (భూపాలపల్లి మండలం) కోశాధికారిగా కె. రాజన్న (మహదేవ్‌పూర్ మండలం) ఎన్నికయ్యారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వోసుకుల ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారానికి సంఘం అంకితభావంతో కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు హక్కుల సాధనతో పాటు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేలా అవసరమైన సహకారం అందించేందుకు సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఉద్యోగులు నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ. ఉద్యోగుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

# స్టీల్ బ్యాంక్ సేవలకు ఏడాది పూర్తి




చిగురుమామిడి, జూలై 17: అక్షరం న్యూస్,

చిగురుమామిడి మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, మండలంలోని అన్ని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే మహిళలు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.గ్రామాల్లో జరిగే శుభకార్యాలు, వివాహాలు, ఇతర వేడుకల్లో ప్లాస్టిక్ పాత్రలకు బదులుగా గ్రామ సమాఖ్యల స్టీల్ బ్యాంక్ ద్వారా అందుబాటులో ఉన్న స్టీల్ పాత్రలను వినియోగించాలని కోరారు. అలాగే ప్రతి గ్రామంలోని హోటళ్లలో ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో స్టీల్ గ్లాసులను మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు."ప్లాస్టిక్ వద్దు -- పర్యావరణమే ముద్దు", "ప్లాస్టిక్ వద్దు -- స్టీల్ వస్తువులే ముద్దు" అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, ఉపసర్పంచ్ లక్ష్మిరాజు యాదవ్, కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్, మండల సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి, బాలకృష్ణ చారి, టి-సెర్ప్ ఏపీఎం మండల రజిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు గందే రజిత, కార్యదర్శి కోనేటి స్వప్న, సీసీలు, గ్రామ వీవోఏలు, స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# జూదరుల అరెస్ట్ .నగదు, సెల్‌ఫోన్లు, వాహనాలు స్వాధీనం




పెద్దపల్లి జిల్లా/ సుల్తానాబాద్ / జూలై 17/ అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం లోని కొదురురు పాక గ్రామ శివారు శ్మశాన వాటిక సమీపంలోని హుస్సేన్ మియా వాగు ఒడ్డున ఖాళీ ప్రదేశంలో కొందరు వ్యక్తులు మూడు పేకాట ఆడుతూ డబ్బులతో జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో, సుల్తానాబాద్ ఎస్.ఐ. చంద్రకుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి దాడి నిర్వహించారు.దాడిలో బండి శేఖర్, దేవునిపల్లి గ్రామం, బండి సంపత్, దేవునిపల్లి గ్రామం,పర్శ సంతోష్, పెద్దకల్వల గ్రామం అనే ముగ్గురు వ్యక్తులు మరో నలుగురితో మూడు ముక్కలాట ఆడుతూ నగదుతో జూదం నిర్వహిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అదే సమయంలో ఉప్పు రాజేశం, దుద్దుల రవీందర్ రెడ్డి, సంపంగి సాది, శ్రీనివాస్ అనే నలుగురు వ్యక్తులు పోలీసులను గమనించి అక్కడి నుంచి పరారయ్యారు.నిందితుల వద్ద నుంచి రెండు వేల రూపాయల నగదు, 52 పేకముక్కలు, 3 మొబైల్ ఫోన్లు 4 మోటార్ సైకిళ్లను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసు కోవడం జరిగిందని ఎస్. ఐ తన ప్రకటన లో పేర్కొన్నారు. ఏడుగురిపై తెలంగాణ గేమింగ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు సుల్తానాబాద్ పోలీసులు తమ ప్రకటన లో తెలిపారు.

# గంగానగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద రోడ్డు పనులు ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అభివృద్ధి పనులు నాణ్యత తో త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను , కాంట్రాక్టర్ లను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు నాలుగవ డివిజన్ గంగా నగర్ లో లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయశీ వద్ద డి ఎం ఎఫ్ టి నిధులు రూ 50.00 లక్షలతో ప్రతిపాదించిన సి సి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజుతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ రోడ్డు లేక వర్షా కాలంలో తమ లారీ లు బురదలో కూరుకుపోతున్నాయని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మెమోరాండం సమర్పించిన వెంటనే ఎం ఎల్ ఎ స్పందించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారని అన్నారు . అయితే వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా రోడ్డుకు పగుళ్లు వస్తాయని పని ప్రారంభించలేదని అన్నారు . ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గిన కారణంగా ఎం ఎల్ ఎ ఆదేశాలననుసరించి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఎం ఎల్ ఎ చొరవతో మంజూరైన సుమారు రూ 70.00 కోట్ల రూపాయలతో రోడ్లు , కాలువల నిర్మాణ పనులు ప్రతిపాదించామని , రాబోయే రెండు నెలల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుశీటామని అన్నారు . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎ . ఇ . మీర్ , లారీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఫోర్‌లైన్ పనుల్లో వేగం ప్రజాభిప్రాయానికే ప్రాధాన్యం

- గ్రామసభల నిర్వహణకు ఆదేశం
- ప్రజలకు ఇబ్బందుల్లేకుండా రోడ్డు నిర్మాణం
- కలెక్టర్ చిత్రా మిశ్రా





చిగురుమామిడి /జులై 17, అక్షరం న్యూస్,

కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఫోర్‌లైన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.చిగురుమామిడి మండలం,ముల్కనూరు గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫోర్‌లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్-1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కడైనా నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందా, ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే గ్రామసభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి, అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని, భూసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు, జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల,తహసీల్దార్ కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్, ఏఈ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

# మారుతున్న మహారాష్ట్ర రాజకీయం

- విలీనం దిశగా ఎన్సీపి వర్గాల చర్చలు
- మరింత బలహీనంగా ఉద్ధవ్ శివసేన



ముంబై,జులై17 మహారాష్ట్ర రాజకీయాలు రంజుగా సాగుతున్నాయి. అధికార ఎన్‌డిఎ తనకు అనుకూలంగా పరిస్థితులను మార్చుకుంటోంది. అలాగే ఎన్సీపిని బలోపేతం చేసి అంటే రెండు వర్గాలను కలిపి దగ్గరకు తీసుకోవాలని చూస్తోంది. శరద్ పవార్ కూతురు సుప్రియాకు మంత్రి పదవి కట్టబెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఇకపోతే ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన ఇప్పటికే బలహీన పడింది. ఇదంతా ఒక ఎత్తయితే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ)లో ఉత్కంఠ నెలకొనడంతో మహారాష్ట్ర రాజకీయం మరింత ముదురుతోంది. అధికార కూటమికి చెందిన అజిత్ పవార్ వర్గం ఎన్‌సీపీలో, శరద్ పవార్(ఎస్పీ) నేతృత్వంలోని ఎన్‌సీపీ(ఎస్‌పీ)లో అంతర్గత పరిణామాలు వేగంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో జరిగిన వరుస భేటీలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానా లకు తెరతీస్తున్నాయి. ఎన్‌సీపీ సీనియర్ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే ఇటీవల సీఎం ఫడణవీస్‌ను కలవడం కూడా చర్చనీయాంశమైంది. ఆ మరుసటి రోజే డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ కుమారుడు, ఎంపీ పార్థ్ పవార్ కూడా ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలపై అధికారికంగా ఎలాంటి సమాచారం అందకపోయినా.. రాజకీయంగా మాత్రం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక.. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో తమకు ప్రాధాన్యం తగ్గిందనే అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ మరణానంతరం.. ఆయన సతీమణి సునేత్ర పవార్ పార్టీ బాధ్యతలు చేపట్టగా, కుమారుడు పార్థ్ పవార్ కూడా పార్టీ వ్యవహారాల్లో ఎక్కువగా కల్పించుకుంటుండంతో కొందరు సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే.. పార్టీని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ప్రఫుల్ పటేల్ ఇటీవల బహిరంగంగా అనడం ఈ వాఖ్యలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మరోవైపు పార్టీ జాతీయ కార్యదర్శి సచ్చిదానంద్ సింగ్.. సునేత్ర పవార్‌ను పార్టీ అధ్యక్షురాలిగా నియమించడాన్ని ప్రశ్నిస్తూ, ఆ ఎన్నిక చెల్లదని బహిరంగంగా వ్యాఖ్యానించడమూ పార్టీలో అసంతృప్తిని బయటపెట్టింది. మరోవైపు.. ఎస్పీ వర్గానికి చెందిన సీనియర్ నేత జయంత్ పాటిల్ కూడా ఇదే సమయంలో సీఎం ఫడణవీస్‌ను కలవడం రాజకీయ చర్చలకు మరింత ఊతమిచ్చింది. ప్రత్యర్థి వర్గాలకు చెందిన ముగ్గురు కీలక నేతలు ఏకకాలంలో ఇలా సీఎంను కలవడం వెనుక రాజకీయ ప్రాధాన్యం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యితే.. ఈ సమావేశాలు పూర్తిగా పాలనా అంశాలకే సంబంధించినవని సునీల్ తట్కరే స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ కోణమేమీ లేదని, విలీనంపైనా ఎలాంటి చర్చ జరగలేదని ఆయన చెప్పారు. అజిత్ పవార్ జీవించి ఉన్న సమయంలోనే రెండు ఎన్‌సీపీ వర్గాల విలీనంపై చర్చలు జరిగాయని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలేమీ లేవని పేర్కొన్నారు. మరోవైపు, ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు శరద్ పవార్ వర్గానికి చెందిన కొందరు నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే శరద్ పవార్ వర్గం ఈ వార్తలను ఖండించింది. తమ పార్టీ ఇప్పటికీ ఇండియా కూటమితోనే కొనసాగుతోందని ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే స్పష్టం చేశారు. అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడకపోయినా, వరుస భేటీలు, పార్టీల్లో పెరుగుతున్న అసంతృప్తి, విలీనం లేదా రాజకీయ పునర్వ్యవస్థీకరణపై వినిపిస్తున్న ప్రచారం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రానున్న రోజుల్లో ఈ పరిణామాలు ఎలాంటి మలుపు తిప్పుతాయనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

ఈ మేరకు రెవెన్యూ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆశ్రమం ముసుగులో గంజాయి సాగు

### టాస్క్‌ఫోర్స్ దాడిలో బండారం బట్టబయలు

వికారాబాద్,జూలై17 ఓ స్వామిజీ ఆశ్రమంలో గంజాయి సాగు చేయడం కలకలం రేపింది. ఆధ్యాత్మిక కేంద్రం ముసుగులో మత్తు పదార్థాల దందా చేస్తున్న ఆ స్వామిజీ గుట్టును పోలీసులు రట్టు చేశారు. యాలాల మండలం గోవిందరావుపేట శివారులోని ఆశ్రమంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్ సీఐ అన్వర్ పాషా టీమ్.. ఆశ్రమంపై నిఘా పెట్టి శుక్రవారం ఒక్కసారిగా ఆకస్మిక దాడులు నిర్వహించింది. అక్కడ గంజాయి మొక్కలు సాగు చేస్తుండటాన్ని గుర్తించింది. ఈ దాడుల్లో 25 గంజాయి మొక్కలతో పాటు పెద్ద మొత్తంలో ఎండు గంజాయినీ పోలీసులు గుర్తించారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై నిజాముద్దీన్, యాలాల ఎస్సై విఠల్ రెడ్డి, రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్వామిజీ కాకుండా గంజాయి సాగు వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో విచారణ చేస్తున్నారు. కాగా, ఈ తనిఖీల్లో రూరల్, టౌన్ సీఐలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర్ పాల్గొన్నారు. మరోవైపు, స్వామిజీ నిజస్వరూపం బయటపడడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులు భక్తితో అక్కడికి వెళ్లామని, ఇలాంటి దొంగ స్వాములపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## అల్పపీడన ప్రభావంతో కోస్తాలో వర్షాలు

### విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటన



అమరావతి,జూలై17:పశ్చిమ బెంగాల్ పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని విపత్తు నిర్వహణ సంస్థ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో శనివారం కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. విజయనగరం, మన్యం, అల్లూరి సహా 10 జిల్లాలలో వర్షాలు పడతాయని సూచించింది. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కోస్తాంధ్రలో గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వివరించింది. అలాగే సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులకు స్పష్టం చేసింది. ఉరుములు, ఈదురు గాలుల సమయంలో చెట్ల కింద నిలబడ వద్దని ప్రజలకు తెలిపింది. అదే విధంగా భారీ హోర్డింగ్స్ సమీపంలో ఉండవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. తెగిపోయిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని సూచించింది. వర్షాలు, ఈదురు గాలుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరింది.

# హాట్‌హాట్‌గా సాగనున్న పార్లమెంట్ !



న్యూఢిల్లీ,జులై17 పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్న మైంది. ఈ సమావేవాలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరిం చుకోబోతున్నాయి. ఈ క్రమంలో ఎవవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. విపక్ష పార్టీలు కూడా తగిన వ్యూహాలతో సిద్ధం అవుతున్నారు. అధికార పార్టీ వేసే ఎత్తుగడలకు ధీటుగా నిలవాలని ఇండియా కూటిమి సన్నద్ధం అవుతోంది. సోమవారం నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత జరుగుతున్న సమావేశాలు కాబట్టి ఈసారి హాట్‌హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం సిద్ధం చేసింది. అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, విద్యా వ్యవస్థలో అవ్యవస్థలు, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు వంటి కీలక అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించింది. అలాగే నియోజక వర్గాల పునర్విభజన, మంత్రులు-ముఖ్యమంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అధికార ఎన్‌డిఎ పెద్దగా పట్టించుకోవడం లేదు. గత పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ఇలాంటి డిమాండ్ వచ్చింది. అయినా కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. పార్లమెంటులో చర్చించే ముందు అఖిలపక్షంతో చర్చించడం ఆనవాయితీ ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దానిని తుంగలో తొక్కారు. అఖిలపక్షాలు ఏర్పాటు చేయడం, చర్చించడం మోడీకి పెద్దగా ఇష్టం ఉండదని గత 12 ఏళ్లుగా చూస్తున్నాం. ఇకపోతే జూలై 20 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమై వ్యూహాన్ని ఖరారు చేసుకుంది. రామ మందిర విరాళాల దుర్వినియోగం, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో క్షీణత, రాజ్యాంగ సంస్థల బలహీనత, రాజకీయ పార్టీల విభజన, అవినీతి, ధరల పెరుగుదల, విదేశాంగ వైఫల్యాలు, ఎథనాల్ మిశ్రమ ఇంధన విధానం, అటవీ నరికివేత, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల హక్కులపై దాడులు వంటి అంశాలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గే తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా డీలిమిటేషన్ బిల్లును మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్.. ఆరోపించారు. ఏప్రిల్ 17న ప్రభుత్వం రెండు మూడవ వంతు మెజారిటీ సాధించడంలో విఫలమైందని, ఇప్పుడు మరోసారి అదే బిల్లును తీసుకురావాలని చూస్తోందన్నారు. డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్ గతంలో ఎలా వ్యతిరేకించిందో ఇప్పటికీ అదే వైఖరి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే 30 రోజుల పాటు జైలులో ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రులను పదవి నుంచి తొలగించే రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ జేపీసీపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు జైరాం రమేష్ తెలిపారు. అలాగే వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు, జాతీయ ఆహార భద్రత చట్టం-2013 సవరణలు వంటి బిల్లులను కూడా కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం తీసుకురానున్న శాసనసభ్య కార్యక్రమాల్లో కాంగ్రెస్ మద్దతు ఇవ్వగల బిల్లు ఏదీ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్‌ను ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే అమలు చేస్తే కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. అమిత్ షా రాజకీయ పార్టీలను చీల్చి రెండు మూడవ వంతు మెజారిటీ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన ఆయన.. అది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. అయితే బీజేపీకి లోక్‌సభలో రెండు మూడవ వంతు మెజారిటీ సాధ్యం కాదని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇండియా కూటమి సోమవారం వ్యూహ సమావేశం నిర్వహించనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఆదివారం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశమై వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై చర్చించనుంది. జూలై 20 నుంచి ప్రారంభ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల తొలగింపుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మరోవైపు నీట్ ప్రశ్నాపత్రాల లీక్, రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెరుగుతున్న చమురు ధరలు, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. కేంద్రం కూడా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా వ్యవహరిస్తోంది. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నా, వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదు. వాటిపై చర్చించి నిర్ణయం తీసుకునే చొరవ కూడా తీసుకోవడం లేదు. మొత్తంగా ఈ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ప్రవేశ పెడితే ఎలా నెగ్గుకు వస్తారన్నదే ఆసక్తిగా మారింది. మహిళా బిల్లును కలిపే పెడతారా అన్నది తెలియదు. అఖిలపక్షంలో చర్చించేందుకు ఎందుకనో మోడీ ఇష్టపడడం లేదని తెలుస్తోంది. అదేదో పార్లమెంటులోనే చర్చించాలన్నది ఆయన వ్యూహంగా ఉన్నట్లు అర్థం అవుతోంది.

# బిల్లుల పాస్ కోసం బిజెపి వ్యూహం

- విపక్ష పార్టీలను బుట్టలో వేసుకునే యత్నం
- ఈసారి రాజ్యాంగ సవరణ వీగిపోతే బిజెపి పరవు పోయినట్లే



న్యూఢిల్లీ,జులై17 గత పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోవడంతో బిజెపి మరింత పట్టుదలగా అడుగులు వేస్తోంది. బిల్లులు ఆమోదింపచేసుకోవడానికి ఇదే సమయమని కమలనాథులు భావిస్తున్నారు. అయితే చర్చల ద్వారా ఏకాభిప్రాయం సాధించేందుకు మాత్రం ఆ పార్టీ ముందుకు రావడం లేదు. గత సెషన్‌లో బిజెపి వ్యూహాత్మకంగా ఉందని అంతా భావించారు. కానీ ఓటింగ్ సమయంలో దానికి వ్యూహం లేదని తేలిపోయింది. ప్రతిపక్ష పార్టీలే ఓ రకంగా వ్యూహాత్మకంగా నిలిచి తమ పట్టును నిలబెట్టుకున్నాయి. దీంతో రాజ్యాంగ సవరణ బిల్లులు బలం లేకపోవడంతో వీగిపో యాయి. ఇప్పుడు మరోమారు ప్రయత్నంలో బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేదా అన్న చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో లోక్‌సభ సీట్లను 2011 జనాభా లెక్కల ఆధారంగానే పెంచడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నెగ్గించుకోవాలన్న పట్టుదలతో భాజపా నాయకత్వం పనిచేస్తోంది. 2/3వ వంతు ఆధిక్యం లేకపోవడంతో బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లు వీగిపోవడం అధికారపక్షానికి ఇబ్బందికరంగా పరిణమించింది. తర్వాత ప్రతిపక్షం దూకుడు మొదలుపెట్టింది. ఇటీవల అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. తృణమూల్‌కు చెందిన 28 మంది లోక్‌సభ సభ్యుల్లో 20 మంది వేరుకుంపటి పెట్టుకొని అధికారపక్షానికి మద్దతు పలికారు. ఇండియా కూటమితో డీఎంకే తెగదెంపులు చేసుకుంది. ఈ రెండు అవకాశాలను అనుకూలంగా మలచుకునే పనిలో భాజపా నాయకత్వం తలమునకలైంది. ఇదివరకు డీలిమిటేషన్ బిల్లులో సీట్లపెంపు ప్రతిపాదన ఉన్నా దానికి ప్రాతిపదికను పెట్టలేదు. ఈసారి అలాకాకుండా.. రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లను 50శాతం మేర పెంచుతామని, దానివల్ల లోక్‌సభలో ప్రాతినిధ్య నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుందని భరోసా ఇవ్వడానికి బిజెపి సమాయత్తమైంది. ఈ మార్పునకు ఇప్పటికే ఇండియా కూటమిలోని శరద్‌పవార్ పార్టీ ఆకర్షితమైంది. 50శాతం సీట్లు పెంచేలా బిల్లులో స్పష్టత ఇస్తే మద్దతు ఇవ్వడానికి అభ్యంతరం లేదని ప్రకటించింది. డీఎంకే కూడా వ్యతిరేకించకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. భాజపా నాయకత్వం ఈ అంశంపై అన్ని పార్టీలతో తెరవెనుక మంత్రాంగం నెరపుతోంది. ప్రధానంగా డిఎంకె, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపిలను బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. తృణమూల్ చీలిపోవడం, మరోపార్టీ ఇండియా కూటమికి దూరంగా ఉండటంతో తమకు ఇంతకంటే మంచి తరుణం రాదని భావించి.. మిగిలిన పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను కమలనాథులు ముమ్మరం చేశారు. ఇప్పటికే భాజపా అత్యున్నత నాయకత్వం ప్రధానమంత్రి నివాసంలో దీనిపై చర్చించి వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీయే కూటమికి 293 సీట్లున్నాయి. తృణమూల్ నుంచి విడిపోయిన 20 మంది, ఉద్ధవ్‌ఠాక్రే శివసేన నుంచి బయటపడిన ఆరుగురు ఎంపీలను కలిపితే ఆ సంఖ్య 319కి చేరనుంది. శరద్‌పవార్ పార్టీకి చెందిన 8 మంది మద్దతు లభిస్తే 327కి, డీఎంకే అండగా నిలిస్తే ఈ సంఖ్య 349కి చేరుతుంది. 2/3వ వంతు బలమైన 360ని చేరుకోవడానికి మరో 11మంది అవసరమవుతారు. వైకాపాకు చెందిన నలుగురు, ఒక స్వతంత్ర సభ్యుడు మద్దతు పలకడానికి సిద్ధంగా ఉన్నారు. అంటే ఇంకా ఆరుగురు తక్కువవుతారు. ఒకవేళ డీఎంకే గైర్హాజరైతే సభ సంఖ్యాబలం 518కి తగ్గుతుంది. అప్పుడు హాజరైనవారి లో 346 మంది మద్దతిస్తే చాలు. సభలోని 540 మంది హాజరైతేనే మెజార్టీకి 360 మంది అవసరం అవుతారు. మొత్తంగా బిజెపి వ్యూహం ఫలిస్తుందా లేకపోతే బెడిసి కొడుతుందా అన్నది చూడాలి.

## జైషే మహ్మద్ టెర్రర్ మాడ్యూల్ ఛేదన

### ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఐదుగురి అరెస్ట్

గాంధీనగర్,జులై17: ఉగ్రవాద అణచివేత చర్యల్లో భాగంగా గుజరాత్ పోలీసులు జైషే మహమ్మద్ టెర్రర్ మాడ్యూల్‌ను ఛేదించారు. పాకిస్థాన్ కేంద్రంగా నడుస్తోన్న ఈ ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఐదుగురిని అరెస్టు చేశారు. బిలాల్ అబిద్ షేరా, మహమ్మద్ అయూబ్ కడివాల్, మహమ్మద్ షఫీ ముఖి, మహమ్మద్ హసన్ కరాడియా, మహమ్మద్ సునాసరగా వారిని గుర్తించారు. న్యాయస్థానం వీరికి జులై 24 వరకు పోలీసు కస్టడీ విధించింది. ఇటీవల ఎనిమిది మంది జైషే అనుమానితులను గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. దేశంలో ఉగ్రకార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక నెట్‌వర్క్ కోసం వారు యత్నిస్తున్నట్లు తెలిసింది. వారిని విచారిస్తున్నప్పుడే ఈ ఐదుగురి పేర్లు బయటకు వచ్చాయి.

# రోహిత్ ఖాతాలో అన్‌బిలీవబుల్ వరల్డ్ రికార్డులు




ఇప్పటికే టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ.. కేవలం 2027 వన్డే వరల్డ్ కప్ కోసమే బరిలోకి దిగుతున్నాడు. అయితే తాజాగా ప్రపంచకప్ ప్రణాళికల్లో రోహిత్ లేడని బీసీసీఐ తేల్చి చెప్పినట్లు సమాచారం. ఇంగ్లాండ్ తో జరిగే మూడో వన్డే తర్వాత తను క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించ వచ్చనే ఊహగానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అతని అద్భుత రికార్డుల గురించి తెలుసుకుందాం. ఇండియా క్రికెట్ టీమ్ స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్ లో ప్రపంచంలోనే మోస్ట్ డేంజరస్ బ్యాటర్ గా సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. వన్డే ఇంటర్నేషనల్స్ (ాణ×) హిస్టరీలోనే ఒకే ఒక్క మ్యాచ్ లో 264 రన్స్ సంచలన స్కోర్ కొట్టి హైయెస్ట్ ఇండివిడ్యువల్ స్కోరర్‌గా అగ్రస్థానంలో నిలిచాడు. వరల్డ్ వైడ్‌గా వన్డే ఫార్మాట్ లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఏకైక క్రికెటర్ గా రోహిత్ నిలిచాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ లోని అన్ని ఫార్మాట్లు కలుపుకుని ఏకంగా 600కి పైగా సిక్సర్లు బాది గ్లోబల్ సిక్స్-హిట్ లీడర్ గా సరికొత్త రికార్డ్ నెలకొల్పాడు. 2019 ఐసీసీ మెన్స్ వన్డే వరల్డ్ కప్ లో ఒకే ఎడిషన్‌లో ఐదు సెంచరీలు కొట్టిన ఫస్ట్ మేల్ క్రికెటర్ గా హిస్టరీ క్రియేట్ చేయడంతో పాటు, కెప్టెన్ గా ఇండియాకు 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్, 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని అందించి రెండు ఐసీసీ టైటిళ్లు అందించిన లీడర్ గా ధోనీ తర్వాత స్థానంలో ఉన్నాడు. వన్డే, టీ20 ఫార్మాట్లలో రోహిత్ శర్మ సాధించిన అఫీషియల్ కెరీర్ రికార్డుల కంప్లీట్ డేటా చూస్తే, స్టులు 67 టెస్టులలో 4,300కిపైగా పరుగులతో పాటు 12 సెంచరీలు చేశాడు. అలాగే 287 వన్డేలలో 11,730 పరుగులు, 33 సెంచరీలు నమోదు చేశాడు. 159 టీ20లలో 4,231 పరుగులు చేయగా, అందులో 5 సెంచరలు ఉన్నాయి. రోహిత్ శర్మ వన్డే క్రికెట్ లో చూపించిన ఇంపాక్ట్, అతని సాలిడ్ రన్ రేట్ ఇంటర్నేషనల్ క్రికెట్ లోనే లెజెండరీగా నిలిచాయని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రెజెంట్ వన్డేలలో రోహిత్ శర్మ మోస్ట్ డిస్ట్రక్టివ్ ప్లేయర్లలో ఒకరు. అలాగే కెప్టెన్ గా కూడా వన్డే ప్రపంచకప్ ఫైనల్ కు 2011 తర్వాత రోహితే చేర్చడం విశేషం. సొంతగడ్డపై 2023లో జరిగిన ఎడిషన్ లో ఇండియా రన్నరప్ గా నిలిచింది. వన్డే, టీ20 ఫార్మాట్లలో రోహిత్ శర్మ సాధించిన అఫీషియల్ కెరీర్ రికార్డుల కంప్లీట్ డేటా చూస్తే, స్టులు 67 టెస్టులలో 4,300కిపైగా పరుగులతో పాటు 12 సెంచరీలు చేశాడు. అలాగే 287 వన్డేలలో 11,730 పరుగులు, 33 సెంచరీలు నమోదు చేశాడు. 159 టీ20లలో 4,231 పరుగులు చేయగా, అందులో 5 సెంచరలు ఉన్నాయి. రోహిత్ శర్మ వన్డే క్రికెట్ లో చూపించిన ఇంపాక్ట్, అతని సాలిడ్ రన్ రేట్ ఇంటర్నేషనల్ క్రికెట్ లోనే లెజెండరీగా నిలిచాయని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రెజెంట్ వన్డేలలో రోహిత్ శర్మ మోస్ట్ డిస్ట్రక్టివ్ ప్లేయర్లలో ఒకరు. అలాగే కెప్టెన్ గా కూడా వన్డే ప్రపంచకప్ ఫైనల్ కు 2011 తర్వాత రోహితే చేర్చడం విశేషం. సొంతగడ్డపై 2023లో జరిగిన ఎడిషన్ లో ఇండియా రన్నరప్ గా నిలిచింది.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలోనూ రోహిత్ శర్మ ఒక సంచలన రికార్డ్ క్రియేట్ చేశాడు. ఐపీఎల్ లో మొత్తం సిక్స్ టైమ్స్ టైటిల్ విన్నర్ గా నిలిచాడు. ఫస్ట్ 2009 లో డెక్కన్ చార్జర్స్ టీమ్ లో ప్లేయర్ గా టైటిల్ గెలవగా, ఆ తర్వాత ముంబై ఇండియన్స్ కు కెప్టెన్ గా మారి ఏకంగా ఐదు అద్భుతమైన ఐపీఎల్ ట్రోఫీలను (2013, 2015, 2017, 2019, 2020) అందించి లీగ్ హిస్టరీలోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ కెప్టెన్ గా నిలిచాడు. ముంబై ఇండియన్స్ ను లీగ్ లోనే ఒక మోస్ట్ రెస్పెక్టెడ్ టీమ్ గా బిల్డ్ చేయడంలో రోహిత్ కీ రోల్ ప్లే చేశాడు. ఐపీఎల్లో కేవలం కెప్టెన్సీ లోనే కాకుండా బ్యాటింగ్ లోనూ రోహిత్ శర్మ ఒక ఎలైట్ రన్ స్కోరర్ గా నిలిచాడు. లీగ్ లో ఏకంగా 6,000 కంటే ఎక్కువ రన్స్ స్కోర్ చేయడంతో పాటు మల్టిపుల్ సెంచరీలు, హాఫ్ సెంచరీలు బాదాడు. లీగ్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఇండియన్ ప్లేయర్ గా రోహిత్ పేరిట ఒక క్రేజీ రికార్డ్ ఉంది. ఈ సాలిడ్ పర్ఫార్మెన్స్ ల వల్లే ఐపీఎల్ హిస్టరీలోనే ఒక అల్-టైమ్ గ్రేట్ స్టాల్వర్ట్ గా రోహిత్ శర్మ నిలిచాడు. ఏదేమైనా రిటైర్మెంట్ గురించి రోహిత్ నుంచి స్పష్టత రాకపోయినా, మూడో వన్డే తర్వాత ఈ విషయంపై క్లారిటీ వచ్చే అవకాశముంది. మరోవైపు రిటైర్మెంట్ వార్తతో హిట్ మ్యాన్ అభిమానులు ఉలిక్కి పడుతున్నారు. సోషల్ మీడియాలో రోహిత్ గురించి పోస్టులు పెడుతున్నారు. తన ఘనతల గురించి, ట్రేడ్ మార్క్ పుల్ షాట్ గురించి మాట్లాడుతున్నారు.

# భార్యా బిడ్డల కోసం రాజు చేసే సాహసం

### ది ఒడిస్సీ..మన పురాణ గాధలకు దగ్గరి కథ

వైవిధ్యమైన కథలతో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించే దర్శకుల్లో క్రిస్టఫర్ నోలన్ ఒకరు. ఇప్పటివరకూ తీసిన సినిమాలకు భిన్నంగా గ్రీకు మైథాలజీని కథగా ఎంచుకుని రూపొందించిన తాజా చిత్రం 'ది ఒడిస్సీ'. తన తెలివితేటలతో ట్రాయ్ రాజ్యాన్ని ఓడిస్తాడు ఒడిస్సియస్ (మాట్ డామన్). దాదాపు పదేళ్లుగా సాగుతున్న ట్రోజన్ యుద్ధానికి ముగింపు పలుకుతాడు. అనంతరం సైన్యంతో కలిసి తన రాజ్యం ఇథాకాకు సముద్రమార్గం ద్వారా పయనమవుతాడు. అతడి రాక కోసం భార్య పెనెలోప్ (అన్నీ హాథవే), కొడుకు టెలిమాకస్ (టామ్ హాలెండ్) ఎదురు చూస్తుంటారు. ఒడిస్సియస్ ఎప్పటికీ రాడని, తనని వివాహం చేసుకోవాలని పెనెలోప్‌ను ఆంటినస్ (రాబర్ట్ పాటిన్సన్) ఒత్తిడి చేస్తూ ఉంటాడు. తన శక్తియుక్తులతో ఆమెను వశం చేసుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. పదిరోజుల్లో ఇథికాకు చేరుకోవాల్సిన ఒడిస్సియస్‌కు సముద్ర ప్రయాణంలో ఎలాంటి ఆపదలు వచ్చాయి? ఈ క్రమంలో ఎవరెవరిని ఎదుర్కొన్నాడు? గ్రీకు దేవతలు అతనిపై ఎందుకు కోపం చూపించారు? భార్య, బిడ్డలను కలుసుకోవడానికి ఒడిస్సియస్‌కు పదేళ్లు ఎందుకు పట్టింది? చివరకు కలిశాడా? లేదా అన్నది కథ. ఇతిహాస, పురాణగాథలు ఎన్నో మన ప్రేక్షకులకు సుపరిచితం. గ్రీకు పురాణగాథ 'ది ఒడిస్సీ' కూడా అలాంటిదే. యుద్ధ విజయానంతరం భార్యా బిడ్డలను కలుసుకునేందుకు తన రాజ్యానికి పయనమైన ఒక రాజు చేసే సంక్లిష్ట ప్రయాణమే ఈ కథ. ఈ సినిమా చూస్తున్నప్పుడు చాలా సన్నివేశాలకు మూలం మన పురాణగాథల్లోనూ కనిపిస్తుంది. కథను ఆద్యంతం అత్యంత నాటకీయ కోణం నుంచి ఆవిష్కరించడంతో మనం కూడా ఒడిస్సియస్‌తో కలిసి ప్రయాణం చేసి, అతడి ప్రతి భావోద్వేగాన్ని అనుభవిస్తాం. రాజు లేని ఇథాకా రాజ్య పరిస్థితిని, రాణి కోసం రాబందుల్లా వేచి చూస్తున్న మనుషులను పరిచయం చేస్తూ కథను మొదలు పెట్టాడు దర్శకుడు. మరోవైపు వయసు పైబడిన ఒడిస్సియస్ ఒక ద్వీపంలో కలిప్సో (ఛార్లైజ్ థెరాన్)తో కలిసి ఉంటూ తన గతాన్ని గుర్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటాడు. ఇలా




రెండు వేర్వేరు వృత్తాంతాలను తెరపై చూపిస్తూనే, ఇంకొకవైపు ప్రేక్షకులకు అత్యంత ఉత్కంఠ, ఆసక్తిని కలిగించేలా ఒడిస్సియస్ సముద్ర ప్రయాణాన్ని నోలన్ ఆవిష్కరించాడు. ఈ నేపథ్యంలో వచ్చే ప్రతి ఎపిసోడ్ దేనికదే ప్రత్యేకం. ట్రాయ్‌ను వశం చేసుకోవడానికి చెక్క గుర్రాన్ని చేయడం గానీ, ఆ తర్వాత ట్రాయ్‌పై జరిగే మెరుపుదాడులు అన్నీ వాస్తవానికి దగ్గరగా చూపించే ప్రయత్నం చేశారు. ఒకసారి ఒడిస్సియస్ సముద్రమార్గం పట్టిన తర్వాత వచ్చే ఒంటి కన్ను రాక్షసుడితో యుద్ధం, ఐరన్ షీల్డ్ ధరించిన భారీ మనుషుల దాడి నుంచి తప్పించుకునే ప్రయత్నం, సముద్ర సుడిగుండం నుంచి తప్పించుకుని తన మనుషులను బలిఇవ్వడం ఇలా ప్రతి ఎపిసోడ్ ఒక చందమామ కథలాగానే ఉంటుంది. ప్రథమార్ధమంతా ఈ సాహసాల చుట్టూ తిరిగితే, ద్వితీయార్ధంలో డ్రామా ఎక్కువ కనినిపిస్తుంది. ముఖ్యంగా ఇథికాను, పెనెలోప్‌ను దక్కించుకోవడానికి రాజ్యం చుట్టూ మూగిన మూకలను అంతం చేయడానికి ఒడిస్సియస్, అతడి కొడుకు టెలిమాకస్ చేసే ప్రయత్నాలతో సాగుతుంది. క్లైమాక్స్‌లో ఒడిస్సియస్ కత్తిపట్టడం, రాజ్యంపై వాలిన రాబందులను అంతం చేయడంతో కథకు అర్థవంతమైన ముగింపు ఇచ్చారు.

# అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డు సృష్టించిన కోహ్లీ

భారత క్రికెట్ దిగ్గజం, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డే మ్యాచ్ ద్వారా కోహ్లీ తన కెరీర్‌లో మరో అరుదైన మైలురాయిని దాటాడు. ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. 561వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన కోహ్లీ.. 560 మ్యాచ్‌లు ఆడిన రికీ పాంటింగ్‌ను అధిగమించి ఈ ఎలైట్ లిస్టులో ఐదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్‌ను 2008లో ప్రారంభించాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం టెస్ట్, టీ20లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఫార్మాట్ ఏదైనా తనదైన బ్యాటింగ్‌తో జట్టుకు ఎన్నో అపురూప విజయాలు అందించిన కోహ్లీ, ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో చారిత్రాత్మక రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పుడు ఏకంగా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన లెజెండరీ ఆటగాళ్ల సరసన నిలిచి తన స్థాయి ఏంటో మరోసారి ప్రపంచానికి నిరూపించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ 664 మ్యాచులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతడి తర్వాత శ్రీలంక మాజీ ఆటగాళ్లు మహేల జయవర్ధనే 652 మ్యాచులతో రెండో స్థానంలో, కుమార సంగక్కర 594 మ్యాచులతో మూడో స్థానంలో, సనత్ జయసూర్య 586 మ్యాచులతో నాలుగో స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం ఐదో స్థానంలో ఉన్న కోహ్లీ.. యాక్టివ్ క్రికెటర్లలో అందరికంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 538 మ్యాచులతో ఈ జాబితాలో ఏడో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ వయసు, ఫామ్‌తో సంబంధం లేకుండా నిరంతరం కష్టపడుతూ ఫిట్‌నెస్ విషయంలో యువ ఆటగాళ్లకు రోల్ మోడల్‌గా నిలుస్తున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ద్వారా రీఎంట్రీ ఇచ్చిన అతడు.. గురువారం జరిగిన రెండో వన్డేలో హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు.

# కియారాపై ట్రోల్స్...బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం




గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో యశ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'టాక్సిక్ లోని 'తబాహి' వీడియో పాటపై ట్రోల్స్ వచ్చాయి. యశ్, కియారా మధ్య ఉన్న రొమాంటిక్ సన్నివేశాలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. యశ్‌ను ప్రశంసిస్తూ.. కియారాను విమర్శించడంపై 'టాక్సిక్'లో నటిస్తోన్న బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యశ్ అద్భుతంగా కనిపించాడంటూ కామెంట్ సెక్షన్‌లో ఎమోజీలతో నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ కియారా విషయానికి వస్తే, ఆమెను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. 'పెళ్లి అయ్యాక కూడా ఇలాంటి సన్నివేశాల్లో నటించడం అవసరమా' అని మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?. యశ్‌కు కూడా పెళ్లయింది.. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేవలం నటీమణులపైనే ఎందుకు ఇంత దారుణంగా ట్రోలింగ్ జరుగుతోంది? వాస్తవాన్ని గ్రహించండి. వారు నటీనటులు. స్క్రీన్‌పై పాత్రలను పండించడం, కథకు తగ్గట్టుగా నటించడమే వారి పని' అని అన్నారు.

# డిఫరెంట్ కాన్సెప్ట్ కథ.. ఓ ...సుకుమారి




ఈ వారం ప్రేక్షకులకు వినోదం పంచడానికి వచ్చిన చిత్రం 'ఓ..! సుకుమారి'. కథాబలమున్న సినిమాలతో ప్రయాణం చేసే తిరువీర్ కథానాయకుడు కాగా.. ప్రముఖ కథానాయిక ఐశ్వర్య రాజేశ్ ఆయనతో జోడీ కట్టడం, ప్రచార చిత్రాలూ, సినిమాలోని కాన్సెప్ట్ ప్రేక్షకుల్ని ప్రముఖంగా ఆకర్షించిన అంశాలు. యాదగిరి అలియాస్ యాది (తిరువీర్) పెళ్లికి సిద్ధమవుతాడు. పక్క ఊరిలోని ఓ అమ్మాయిని చూడటానికి వెళ్లి దామిని (ఐశ్వర్య రాజేశ్)పై మనసు పడతాడు. ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆ ఊళ్లో కూడా ఎలాగైనా దామినికి పెళ్లి చేసి సాగనంపాలనేది గ్రామస్తుల ప్లాన్. దానికి కారణం ఆమెకొక విచిత్రమైన సమస్య ఉండటమే. ఆమెను ముట్టుకోగానే షాక్ కొడుతుంది. ఆ సమస్య వల్ల ఊళ్లో వాళ్లు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతుంటారు. అందుకే యాది ఇష్టపడటమే ఆలస్యం... ఆ ఊరంతా కలిసి దామిని పెళ్లిని ఘనంగా చేసి సాగనంపుతుంది. అసలు చిక్కులు ఆ తర్వాతే మొదలవుతాయి. ముట్టుకుంటేనే షాక్ కొట్టే దామినితో యాదగిరి కాపురం ఎలా చేశాడు? అత్తారింట్లో దామిని ఎలా కలిసిపోయింది? ఆమెకున్న షాక్ సమస్యని తన భర్త ఊరి జనాలు ఎప్పుడు ఎలా తెలుసుకు న్నారు?యాది పెళ్లి చేసుకోవాలనే నిర్ణయం వెనకున్న బలమైన ఆ కారణాలేమిటి?తదితర విషయాల్ని తెరపై చూడాల్సిందే. తిరువీర్ ఇటీవల నటించిన 'పాపం ప్రతాప్'లో కథానాయకుడి పాత్రకు సమస్య ఉంటుంది. అది కూడా భార్యాభర్తల మధ్య కాపురానికి సవాల్‌గా నిలిచిన సమస్యే. ఇందులోనేమో కథానాయికకి సమస్య. ఈ రెండూ కూడా గ్రామీణ నేపథ్యంతో సాగే కథలే. మరికొన్ని సారూప్యతలూ కనిపిస్తాయి. ముట్టుకోగానే షాక్ కొట్టే ఓ అమ్మాయి... అది తెలియక ఆమెని పెళ్లి చేసుకున్న ఓ అబ్బాయి... ఆ ఇద్దరి మధ్య కలిసి కాపురం ఎలా సాగించారన్నది ఆసక్తిని రేకెత్తించే విషయమే. నాయకానాయికలు, నిర్మాతలు వినగానే సినిమా చేయడానికి ఒప్పుకొనేలా ప్రేరేపించే కథాంశమే ఇది. కథానాయికకి ఉన్న సమస్య ప్రపంచంలోనే ఒకరిద్దరికి మాత్రమే ఉన్న అరుదైనదని చెప్పారు. అలాంటప్పుడు ఆ సమస్యతో అంతగా కనెక్ట్ కాలేము. పోనీ, అరుదైన సమస్య కదాని సీరియస్‌గా ఏమైనా దాని గురించి చర్చించారా? అంటే అదీ లేదు. షాక్ సమస్య ఎందుకు వచ్చిందో చెప్పారు కానీ, చివరిలో ఎందుకు రాదో చెప్పలేదు.

# సమంతకు సర్‌ప్రైజ్ సీమంతం



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంలో హ్యాపీ మూమెంట్స్‌ని ఎంజాయ్ చేస్తుంది. ఇటీవల సమంత తన భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఓ సన్నిహిత కుటుంబ వివాహ వేడుకకు హాజరయ్యారు. పెళ్లి వేడుకకు వెళ్లిన ఈ జంటకు అక్కడ స్నేహితులు, కుటుంబ సభ్యులు కలిసి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారు. సమంత గర్భిణిగా ఉండటంతో ఎలాంటి హడావిడి లేకుండా అక్కడే చిన్నపాటి సీమంతం వేడుక నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో సమంతకు కొత్త దుస్తులు అందించి, స్వీట్లు తినిపించి ఆశీర్వదించారు. ఈ సర్‌ప్రైజ్‌ను అస్సలు ఊహించని సమంత ఒక్కసారిగా ఎమోషనల్ అయి స్నేహితుల ప్రేమాభిమానాలకు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాజ్ నిడిమోరు కూడా ఈ ప్రత్యేక క్షణాలను ఎంతో ఆస్వాదించినట్లు సమాచారం. ఈ వేడుకలో సమంత, రాజ్ నిడిమోరు ఒకే రంగు మెరూన్ సంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రెగ్నెన్సీ గ్లోతో మెరిసిపోతున్న సమంత, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి గడిపిన ఆప్యాయ క్షణాలు సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609